వాషింగ్టన్ తెలుగు సమితి

Washington Telugu Samithi

# తెలుగు వాణి

శ్రీ శుభకృతు నామా సంవత్సర

## ఉగాది

సంచిక-2022



# MSRcommunities

Your Dreams come true here



# YOUR DREAMS BECOME A REALITY

MSR is an international builder with 10 years in the business of building luxury homes around the globe. We have built thousands of homes in the United States and abroad with an emphasis on using only the best materials and providing high end finishes, that match our clients expectations.

## Our Areas of Excellence

- Town Homes
- Single Family Homes
- Mixed Use Communities

18323 Bothell Everett Highway,
Suite 310 Bothell, WA 98012
www.msrcommunities.com

Scan to visit

# ప్రార్థన



## వినాయక ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే

## భావం

శ్వేతవస్త్రధారి, సర్వవ్యాప్తి చంద్రకాంతితో
శోభిల్లువాడు, నాలుగు భుజములు గలవాడు
ప్రశాంత వదనంతో రంజిల్లువాడు అగు గణపతిదేవుని
సర్వవిఘ్నములను తొలగుటకై ధ్యానించుచున్నాను

# అధ్యక్షుల పలుకులు



శ్రీనివాస్ అబ్బూరి
అధ్యక్షుడు

వాషింగ్టన్ లో నివసిస్తున్న తెలుగు బంధువులందరికి నమస్సుమాంజలి మరియు శ్రీ శుభకృతు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

మధురమైనది మన తెలుగు – మరువకూడనిది మన తెలుగు. మన సంస్కృతి, సాంప్రదాయ పరిరక్షణ కోసం, మనలోని స్నేహ, సౌభ్రాతృత్వ, సద్భావములని పెంపొందించి, సహాయ సహకారములను పరస్పరం పంచి, మాతృభూమికి దూరమైనా, మాతృభాషకి మరియు మాతృభూమికై మనలోని సేవా గుణాన్ని నిలుపుటకై ఆవిర్భవించిన మన వాషింగ్టన్ తెలుగు సమితి ఇరవైయవ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన మీ అందరికి శుభాకాంక్షలు.

2022 సంవత్సరానికి గాను ఇంతటి మహోన్నతమైన వాషింగ్టన్ తెలుగు సమితి అధ్యక్షుడిగా నాకు అవకాశం ఇచ్చినందుకు వాషింగ్టన్ ప్రాంతానికి చెందిన తెలుగు సమాజానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే నాతో పాటు ఎన్నుకోబడిన మిగతా కార్యవర్గ సభ్యులందరికి నా అభినందనలు తెలుపుతున్నాను. గత కొన్ని సంవత్సరములుగా సహాయ సహకారాలు అందిస్తూ వాషింగ్టన్ ఏరియా తెలుగు సమితి ఇంత మహావృక్షం లాగా వ్యాప్తి చెందటానికి కారణమైన సభ్యులకు, మాజీ కార్యవర్గ సభ్యులకు, కార్యకర్తలకు, స్పాన్సర్స్ కు అందరికీ నా నమస్సుమాంజలులు.

గత రెండేళ్లలో, కోవిడ్ -19 మహమ్మారి తెచ్చిన స్థితి నుంచి సాధారణ స్థితికి రావటానికి ప్రపంచం ప్రయత్నిస్తోంది. నిబద్ధత కలిగిన మన కమిటీ సభ్యుల సూచనలతో, మీ అందరి సహాయ సహకారములతో తెలుగు భాషకి ప్రాధాన్యతనిస్తూ సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, ఉద్యోగ, ఉపాధి సంబంధిత శిక్షణా తరగతులు, ఆరోగ్య అవగాహనా సదస్సుల ద్వారా వాట్స్ ప్రతిష్టను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మాట ఇస్తున్నాను. ఈ సారి మరింత వైవిధ్యంతో జరపాలన్న మా ప్రయత్నాన్ని మీరు గుర్తించి విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను . ఈ సంవత్సరం పలువురి సూచనల మేరకు యువతరానికి పెద్దపీట వేస్తూ వారి వికాసానికి, విజ్ఞానానికి మెరుగులు దిద్దే దిశగా అడుగులు వేయబోతున్నాం.వారికి వాట్స్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించటానికి చేయూత నివ్వాలని సంకల్పించాము. అలాగే మాతృభాష పరిరక్షణ నిరంతర ప్రయాస. ప్రతి మనిషికి ఇది కావాలి ఓ అభిలాష. పర భాషా జ్ఞానం సంపాదించండి , కానీ మీ మనో వికాసానికి మీ మాతృభాషలో వీలైనంతగా సంభాషించండి . తెలుగు లో సంభాషించడం అంటే తల్లిని గౌరవించడం అని గుర్తించండి. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీ కృష్ణ దేవరాయల వారి మాటలు నిజం అని రుజువు చేద్దాము. కొన్ని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాషని వాషింగ్టన్ తెలుగు సమితి ముందు తరాలకు చేరేలా తెలుగు బడి ద్వారా మరింత మంది విద్యార్థులకు చేరువ చేసేలా విస్తృత చర్యలు తీసుకోబోతున్నాం.

మీ అందరి ప్రోత్సాహం, ఆశీర్వాదాలు, సహాయ సహకారములతో మరియు నా తోటి బోర్డు సభ్యులు మరియు మన వాషింగ్టన్ ఏరియా తెలుగు మిత్రుల సహకారంతో ఈ సంవత్సరం అన్ని కార్యక్రమాలని నిర్విఘ్నంగా పూర్తి చేయగలనని నమ్ముతూ ..

సదా మీ సేవలో...
శ్రీనివాస్ అబ్బూరి
వాషింగ్టన్ తెలుగు సమితి ప్రెసిడెంట్ – 2022

# ఉపాధ్యక్షుల పలుకులు



**జయపాల్ రెడ్డి దొడ్డ**
**ఉపాధ్యక్షుడు**

వాషింగ్టన్ తెలుగు బంధువులందరికి హృదయపూర్వక శుభకృతు నామ సంవత్సర శుభాకాంక్షలు. ఈ తెలుగు సంవత్సరాది నాడు, తెలుగు బంధువులకు అందరికి ఆ దేవుడు సకల ఆశీస్సులు, శుభాలు అందివ్వాలని, వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గం తరపున కోరుకుంటున్నాను. ఈ సందర్భముగా వాషింగ్టన్ తెలుగు సమితి ఉపాధ్యక్షుడిగా మీకు సేవ చేసే అవకాశాన్ని నాకు అందించినందుకు మీ అందరికీ నా ధన్యవాదాలు.

గడచిన రెండు సంవత్సరములలో, సియాటిల్, వాషింగ్టన్ ప్రాంతాలలో, తెలుగు వారి సంఖ్య గణనీయముగా వృద్ధి చెందింది. ఇది ఎంతో ఆనందించదగిన విషయం. అందుకు తగిన రీతిలో మన సంస్థను తీర్చిదిద్దటమే వాట్స్ కార్యవర్గం యొక్క ప్రధాన ఉద్దేశము. కోవిడ్ మూలముగా కార్యక్రమాలు ఆన్ లైన్లో నిర్వహించాము.

వాషింగ్టన్ తెలుగు సమితి యొక్క ముఖ్య వాయువు వాలంటీర్లు, దాతల సహాయం మరియు సమితి కార్యవర్గం వల్లనే, కార్యక్రమాలు నిర్వహించటం సాధ్యపడింది.

ఈ సంవత్సరం ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాల నిర్వహణ గురించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేయటానికి, మరియు ఎన్నో అంశాలు పరిగణలోకి తీసుకొని - వాషింగ్టన్ తెలుగు సమితి సభ్యులకు ఉచితముగా, సభ్యులు కాని వారికి - అంతర్జాలములో రుసుమును తగ్గించి అమ్మటం జరుగుతుంది. ఇలా చేయటం యొక్క ముఖ్య ఉద్దేశము, సభ్యుల సంఖ్య నమోదు పెంచటం.

భావితరాలకు తెలుగు సాంప్రదాయం, దూరాన వున్నా పెద్దలతో తెలుగులో మాట్లాడటం మరియు ఇక్కడ పుట్టి పెరుగుతున్న పిల్లలకు మన మాతృభాష పరిచయం చేయుటయే వాషింగ్టన్ తెలుగు సమితి యొక్క ముఖ్య ఉద్దేశము. మన సాంప్రదాయం , మాతృభాష, పండుగలే కాకుండా కష్టాలో వున్నవారికి సహాయము చేయటంలో కూడా వాషింగ్టన్ తెలుగు సమితి ముందుంటుంది. నాకు సమయం దొరికినప్పుడల్లా స్వచ్ఛంద సంస్థలలో వాలంటీరుగా చేయటం ఇష్టపడతాను.

నాకు ఈ సదవకాశము కల్పించిన వారందరికి మరొక్క సారి ఉగాది (శుభకృతు నామ సంవత్సర) శుభాకాంక్షలు.

ఉగాది శుభాకాంక్షలు

# సెక్రటరీ పలుకులు

నమస్కారం,
మీకు మీ కుటుంబ సభ్యులందరికీ శ్రీ శుభకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. 2022 సంవత్సరమునకు గాను నేను మీ కొత్తపల్లి సునీత ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాను.
రెండు దశాబ్దాలుగా మన ఉనికిని కాపాడుతూ, మనల్ని అలరిస్తూ, ఆదరిస్తూ తెలుగుదనాన్ని పరిరక్షిస్తున్న మన తెలుగు సమితిలో 2008 నుండి స్వయం సేవికగా పాల్గొంటూ, మన తెలుగు వారందరికి నా వంతు సహాయం చేస్తున్నాను. 2019 నుంచి సమితి కార్యవర్గంలో పలు శాఖలు నిర్వహిస్తూ ఈ సంవత్సరం మీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాను.



**సునీత కొత్తపల్లి**
**సెక్రటరీ**

కుదిపిన కోవిడు (COVID) మహమ్మారి ఉచ్చు లోంచి బయట పడి నేడు మళ్ళీ క్రొత్త వసంతాలు చిగుర్చుకుంటున్న ఈ సంవత్సరం మన అందరికి శుభదాయకం కావాలని ఆశిస్తున్నాను. గత రెండు సంవత్సరాలుగా తెర వెనుక వర్చువల్ (Virtual) గా మిమ్మల్ని అలరించిన మన కార్యక్రమాలు నేడు మీ ముందుకు వచ్చి, మీ సహకారం తో, మీ తోడ్పాటుతో మరింత మెరుగు గా తీర్చిదిద్దాలని నా అభిమతం. వాషింగ్టన్ తెలుగు సమితి మన సంస్థ, మన అందరి సంస్థ, మన భావితరాలకు మన సంస్కృతి, భాష, సాంప్రదాయాలను పరిచయం చేసే మన ఈ సంస్థ లో చేరి మీరందరు మీ వంతు సహకారాన్ని అందిస్తారని కోరుకుంటున్నారు.

# ట్రెజరర్ పలుకులు

ఖండాంతరాలు దాటిన తెలుగు జనులనెల్ల ఏకం చేసిన సమితి సభ్యుడై..,
అనతికాలంలోనే కోశాధికారియై కోరికలు నెరవేర్చే కోదండ "రా"ముడుగ...,
నిరతం రాజీపడని వ్యక్తిత్వంతో కార్యదక్షుడిగ అ"జే"యుడై విరాజిల్లుతూ....,
యుగాదిన అవతరించిన ఆదిపురుషుడి వలె..,
అంచెలంచెలుగా ఎదగాలని సకలజనులచే శభా"ష్" అనిపించుకోవాలని ఆశిస్తూ.....,

శుభములెల్ల కలుగు శుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలతో..,



**రాజేష్ గూడవల్లి**
**ట్రెజరర్**

# సాంస్కృతిక కార్యదర్శి పలుకులు



దేశం అంటే మట్టి కాదు....దేశం అంటే మనుషులోయ్....అన్నట్టు ఎక్కడో కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో దేశం కాని దేశంలో అన్నదమ్ముల్లా, అక్కచెల్లెళ్ళలా అందరు కలిసి మెలిసి ఉండడానికి కారణం వాషింగ్టన్ తెలుగు సమితి అందరిని ఒక చోటికి చేరుస్తూ....ఎన్నో అందాలను, మధుర స్మృతులను అందిస్తున్న వాషింగ్టన్ తెలుగు సమితికి, సమితి పెద్దలకి నా ప్రవాస భారతీయులకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ..గత కొన్ని సంవత్సరాలుగా వాషింగ్టన్ తెలుగు సమితి లో నా బాధ్యత నిర్వహిస్తూ ప్రస్తుతం కల్చరర్ సెక్రెటరీ గా ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తాను అని తెలియజేస్తున్నాను..

**మధు రెడ్డి**
**సాంస్కృతిక కార్యదర్శి**

# లిటరరీ పలుకులు



ఆత్మ బంధువులారా! మీ అందరికీ నూతన శుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు. కాల చక్రగతిలో క్రొత్త సంవత్సరం ప్రవేశించింది. పేరు శుభాలను కలుగజేసేదిగా వుంది. ఈశ్వరుని కృపతో విశ్వ మానవాళికి శుభములు కలగాలని నా ఆకాంక్ష. అభిమతం. అందరూ మంచిగా ఉండాలి. అందులో నేనుండాలి. ఇదే నా తలంపు. వాషింగ్టన్ తెలుగు సమితికి తెలుగు సాహిత్య కార్యదర్శిగా నేను బాధ్యత నిర్వహిస్తున్న సంగతి మీకు తెలిసిందే. అందులో భాగంగా తెలుగు బడిని కొనసాగిస్తున్నాము. ఉపాధ్యాయులను నియమించడం, వారికి బాధ్యతలు అప్పగించడం, వారు విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూడడం, విద్యార్థులకు బోధనలో వారి ప్రజ్ఞా పాటవాలను గుర్తించడం, ఇత్యాది విషయాలలో అందరినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగడం నా కర్తవ్యంగా భావిస్తాను.

మన సంస్కృతిని, మన భాషను పరిరక్షించడం, మన మూలాలను నేటి తరం మరవకుండేలా పాటుపడడం నా ప్రధాన కర్తవ్యమని మనసారా భావిస్తున్నాను. నాకు ఈ విధంగా సేవలందించే మహద్భాగ్యాన్ని కలిగించిన మీకు నా వందన మందారాలు.

**ప్రకాష్ కొండూరు**
**లిటరరీ సెక్రటరీ**

# వెబ్ మాస్టర్ పలుకులు



రామ్ తమ్మినేని
వెబ్ మాస్టర్

మన సంస్థ చేబట్టే/చేస్తున్న కార్యక్రమ వివరాలను సమయానుకూలంగా అందరికీ పంపించడం, కార్యక్రమాలకు సంబంధించిన పనిని సభ్యులకు సంతృప్తిని కలిగించే విధంగా అంకిత భావంతో పూర్తి చేయడం నా లక్ష్యం. సంస్థకు విశేషాదరణ తీసుకొని రావడం నా ప్రప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాను. అంతర్జాలం ద్వారా వివిధ ప్రసార మాధ్యమాలకు మన సంస్థ ప్రధాన ఉద్దేశ్యాలను, నిర్వహిస్తున్న కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టే మన మాతృభాషా వికాస కార్యక్రమాలు మొదలగునవి అందరికి తెలిపే సమన్వయకర్తగా బాధ్యత తీసుకొనడం నాకు ఎంతో తృప్తిని కలిగిస్తున్నది.
మన తెలుగు వారి తొలి పర్వదినం ఉగాది. ఏ పరిస్థితుల లోనైనా అసహనానికి గురి కాకుండా ఒకే స్థితిలో ఉండాలని నేర్పించేదే షడ్రసోపేతమైన ఉగాది పచ్చడి సేవనం.

ఇది నిజమైన తెలుగు పండుగ. ప్రతి తెలుగు వానిచే జేజేలనందుకొనే అతిముఖ్యమైన పర్వదినం.

ఈ శుభకృత నామ నూతన సంవత్సరంలో మన అందరి హృదయాలలో ఆనందామృతధారలు వర్షించు గాక!

## మరొక్క సారి మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉగాది (శుభకృతు నామ సంవత్సర) శుభాకాంక్షలు



## DIAMOND SPONSOR






## DIAMOND SPONSOR



# DIAMOND SPONSOR



## Suveen Vuppala

**Professional Realty Services, Inc.**

**Successfully closed/listed hundreds of homes, in the Puget Sound area for the last 12 years. One of the Top roducers of Seattle area !!!!**

Your happiness is the measure of our success.



Seattle : Bellevue : Redmond : Bothell

If you are looking to buy/sell a home in the Eastside or Greater Seattle area, I can help you with that.

**Residential/New construction/Rentals/Short sale/REO/Commercial specialist**

Call or email for special incentives and credits.

Kirkland : Issaquah : Sammamish : Renton

**Suveen Vuppala** E-mail : suveenv@gmail.com Phone | 425-445-4604

**We only take 0.5% of commission. Full service broker team. We negotiate better!!!**

# WATS - తెలుగు బడి

## ప్రధాన విషయాలు

**తరగతులు బోధించబడునవి - లెవెల్ 0, లెవెల్ 1, లెవెల్ 2, లెవెల్ 3, లెవెల్ 4.**

**తరగతులు శనివారం మరియు ఆదివారాల లో మాత్రమే జరపబడును.**

**అడ్మిషన్స్ మే మాసం నుండి మరియు తరగతులు సెప్టెంబర్ మాసం లో మొదలవుతాయి.**

## విద్యా ప్రణాళిక ఈ క్రింది పట్టిక లో

| తరగతి | ప్రధాన పాఠ్యప్రణాళిక | పరిచయం |
|---|---|---|
| లెవెల్ - 0 | చదువుట/వ్రాయుట: అచ్చులు<br>మాట్లాడుట/పాడుట: గేయాలు,పిల్లల పాటలు, పొడుపు కథలు, అంకెలు, బొమ్మలను తెలుగులో గుర్తించడం మొ॥నవి | చదువుట/వ్రాయుట: చిన్న చిన్న పదాలు గుర్తించడం, హల్లులు, పద్యాలు |
| లెవెల్ - 1 | చదువుట/వ్రాయుట: అచ్చులు, హల్లులు<br>మాట్లాడుట/పాడుట: చిన్న చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు, వాతావరణ పదాలు, బంధుత్వాలు, శరీర భాగాలు, పద్యాలు , పండుగలు, దేవుళ్ళు, పురాణ కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట:<br>గుణింతాలు<br>మరియు చిన్న చిన్న పదాలు |
| లెవెల్ - 2 | చదువుట/వ్రాయుట: గుణింతాలు, చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు మొ॥నవి<br>మాట్లాడుట/పాడుట: చిన్న కథలు, పద్యాలు, గేయాలు, పొడుపు కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట: ప్రాథమిక వ్యాకరణము , పద్య తాత్పర్యము , దినచర్య, వాక్యాలు మొ॥నవి |
| లెవెల్ - 3 | చదువుట/వ్రాయుట: చిన్న కథలు, ప్రాథమిక వ్యాకరణము, పద్యాలు, గేయాలు, దినచర్య, పదజాలం, సొంత వాక్యాలు, పదాలు, పర్యాయ పదాలు, పద్య తాత్పర్యము మొ॥నవి<br>మాట్లాడుట: పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: కథలు, వ్యతిరేక పదాలు, వ్యాకరణం, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |
| లెవెల్ - 4 | చదువుట/వ్రాయుట: కథలు, వ్యాకరణము, దినచర్య, వ్యాసాలు, పద్యాలు, పాఠ్య సారాంశం మొ॥నవి<br>మాట్లాడుట: వివిధ అంశాలపై మాట్లాడటం, పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: దినపత్రికలు, ఇతర పుస్తకాలు, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |

# తెలుగు బడి గురువుల నేపధ్యం



సాఫ్ట్‌వేర్ రంగంలో కొంత కాలం పనిచేసి, ప్రస్తుతం గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, మాతృభాషకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజెప్పే దిశలో, బోధనపై గల మక్కువతో వేసిన తొలి అడుగు.

"చిట్టి పొట్టి చిన్నారుల చిలక పలుకులకు శ్రీకారం.
అదే మన తెలుగుబడి చిన్నారుల భవితకు ప్రాకారం"

- తమ్మిరాజు ఉదయశ్రీ
*B-Tech*

---



నేను WATS తెలుగు అధ్యాపకురాలిని. నేను తెలుగు బడి లో నాకు తెలిసింది నలుగురితో పంచుకుందామనే ఉద్దేశంతో చేరాను. ఆ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను ,తెలుసుకున్నాను. మొక్క ఎదగడానికి మంచి సారవంతమైన నేల అవసరం. అది మన సంస్కృతి , భాష అయితే , అది మొక్కలైన మన పిల్లలకి సమకూర్చడం మన కనీస బాధ్యత కదా అనిపించింది. మన చేతిలోని విద్య, మన ముందు తరాలకు పంచుదాం అన్న ప్రయత్నం, తరగతిలో పిల్లలకి పాఠాలు చెబుతూ , మరుగున పడిన నా చిన్ననాటి జ్ఞాపకాలను ఎన్నో తలచుకొని , నా కుటుంబంతో పంచుకున్న సందర్భాలు ఉన్నాయి.

- మంజరి కొట్ర
*B-Tech , MBA*

---



చిన్నారులకు విద్యను బోధించడం పట్ల మొదటినుండి ఎంతో ఆసక్తి చేత దానినే వృత్తిగా ఎంచుకున్నాను. నా పిల్లలకు తెలుగు నేర్పించాలి అనే తపన తో తెలుగుబడి లో అడుగు పెట్టి , ఆ తరువాత మాతృభాషను ఇక్కడ పిల్లలకు బోధించడం మొదలుపెట్టి , విద్యార్థులకు తెలుగు నేర్పించేందుకు కృషి చేస్తున్నాను.

- మంజులత కంచరాపు
*BSC, M.E.D*

---



నేను ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాను. తెలుగు బడి తో నా అనుబంధం రెండు సంవత్సరాలు. ప్రతి తెలుగింటి పిల్లలికి ప్రాధమిక తెలుగు నేర్పించాలనేదే నా ధ్యేయం.

- శ్రీధర్ కొర్ల
*MS*

---



వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తెలుగు భాష పట్ల మరియు భారతీయ సంస్కృతి పట్ల ఉన్న అపారమైన ప్రేమ చేత తెలుగు బోధనను నా అభిరుచి గా ఎంచుకున్నాను.

- వెంకటలక్ష్మి నందిపాటి
*MCA*

---



వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ ప్రవృత్తి రీత్యా కళల పట్ల, అందునా తెలుగు భాష పట్లనూ, ఆ భాషకు మాత్రమే ప్రత్యేకమైన "పద్యముల" పట్లనూ మక్కువ. అందుచేతనే ఇలా తెలుగు బోధిస్తున్నాను.

- సోమరాజు (ఇరువంటి) మాధురీ దేవి
*BSC*

---



వృత్తి రీత్యా మొదట్లో ఇంజినీరింగ్ కాలేజిలో లెక్చరర్ ఇప్పుడు సాఫ్ట్‌వేర్. గత పద్నాలుగు సంవత్సరాలుగా సియాటెల్ లో వుంటున్నాను. వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగుబడి లో పిల్లలకు గత ఆరు సంవత్సరాలుగా నాకు తెలిసిన తెలుగు బోధిస్తున్నాను. తెలుగు భాష పట్ల మక్కువ అభిమానం ఎక్కువ. తెలుగుతో పాటు అప్పుడప్పుడు గణితం , క్వాంటిటేటివ్ మరియు అనలిటికల్ రీజనింగ్ బోధించటం ఇష్టం. మన ద్వారా తెలుగు నేర్చుకొనే పిల్లలు రేపటి రోజున తెలుగు బోధించే స్థాయికి ఎదిగి తెలుగు భాషను సజీవంగా వుంచుతారని ఆకాంక్ష.

-హరినాథ్ బాబు శాఖమూరి
*B-Tech*

# శ్రీ శుభకృత నామ సంవత్సరానికి (2022-23) ఆహ్వానం



కాలానికి కొలమానం సంవత్సరం.

కా : అనగా శుభమును

లం : అందించునది.

తెలుగు సంవత్సరాలు అరవై (60)
ప్రభవ : మొదటిది, అక్షయ : చివరిది `
'ప్లవ' నామ సంవత్సరం. శుభములు కలిగించేది రాబోయే శుభకృత నామ సంవత్సరం.(02 ఎప్రిల్, 2022).

'శుభకృత' అంటే  శుభములను కలిగించునది.

మన ఆయుర్దాయము వంద (100) సంవత్సరాలు. 'అందుకే శతమానం భవతి'అంటారు.

సంవత్సరంలో ఋతువులు ఆరు (6)

1. వసంతము (Spring), 2 గ్రీష్మము, 3. వర్ష (Rain), 4. శరత్, 5. హేమంతం,  6. శిశిరం

తెలుగుమాసాలు (నెలలు) 12. మొదటిది చైత్రం. పౌర్ణమి (Full Moon), చిత్తా నక్షత్రముతో కూడిన మాసం చైత్రం. సూర్యుడు మేషరాశిలో ఉంటాడు. వసంత ఋతువు, చైత్రమాసం (Month) శుక్లపక్షం, పాడ్యమీ తిథిరోజు వచ్చేది ఉగాది.

ఈ సంవత్సరం (2022)లో 02ఏప్రిల్ శనివారం రోజున 'శుభకృత' నామ సంవత్సరం ప్రారంభం అవుతుంది.

ఉ : ఉత్తమమైన

గా(గం): జ్ఞానం (Knowledge)

'ఆది యందు గలది, ఉగాది.

సరైన జీవన విధానానికి (Life Style) ఉపకరించే విద్యను నేర్చుకోవడానికి ప్రారంభమైన దినమే ఉగాది.
శాస్త్రప్రకారం చైత్రశుద్ధ పూర్ణిమ మరుసటి రోజు` తిథి (పాడ్యమి) రోజు ఉగాది ఉత్సవం (పండుగ) జరుపుకోవాలి. వసంత ఋతువు ప్రాశస్త్యమైంది. 'ఋతునామ్ కుసుమాకర`' అన్ని ఋతువులో నేను వసంత ఋతువును (శ్రేష్ఠ ఋతువును!) అంటాడు శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతలో. పంచభూతమైన ప్రకృతి వసంత ఋతువులో పులకరిస్తుంది. మోడువారిన చెట్లు చిగురిస్తాయి. కోయిలలు తమ మధురగానాన్ని ,స్వరాన్ని వినిపిస్తాయి. ఆకాశం నిర్మలంగా ఉంటుంది. మన జీవితాలు ప్రకృతితో ముడిపడినటువంటివి.


## ఉగాది పచ్చడి సేవనం

మానవ జీవనంలోని సుఖ`సంతోషాలు, దుఃఖాలు, కష్టాలు అన్నీ ఉగాది పచ్చడికి ప్రతీకలు.

## పచ్చడిలో

1.  వేపపువ్వు (చేదు), 2. మామిడి (వగరు), 3. కొత్తచింతపండు (పులుపు), 4. మిరియాల పొడి (కారం), 5. మిరప, 6. సైంధవ లవణం (ఉప్పు) ఉండాలి. ఆయుర్వేద రీత్యా వీటికి కఫ, వాత, పిత్త దోషాను తొలగించే లక్షణములున్నాయి. అందువల్ల  మన తెలుగు ఉగాది రోజున ఉగాది పచ్చడి సేవనం ముఖ్యమైనది.





.
# పంచాంగ శ్రవణం

మన సనాతన హైందవ ధర్మంలో కాలానికి కొలమానం సంవత్సరం. అయితే మానవ జీవనంపై నవగ్రహాల ప్రభావం ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

## పంచాంగం

పంచ ` అయిదు, అంగాలు ` - భాగాలు.

అవి. 1. తిథి, 2. వారము, 3. నక్షత్రము, 4. యోగము, 5. కరణము.

పంచాంగ శ్రవణం ద్వారా 'శుభకృత్' నామ సంవత్సరంలో రాబోయే పరిస్థితులను, భవిష్యవాణి ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సంవత్సరంలో మనము 'మంచి కార్యాచరణ, నడవడి ద్వారా మన కర్తవ్యాన్ని ధర్మాన్ని నెరవేర్చాలని సనాతన ధర్మప్రబోధం.

ఈనాడు మన హిందూ యువతరం ముఖ్యంగా మన.తెలుగు వారు మన పండుగలకు దూరమయినట్లుగా కనిపిస్తుంది. (మన దేశంలో, విదేశాల్లోనూ) అయితే మూలం (Roots) బలంగా ఉంటేనే చెట్టు బలంగా ఉంటుంది. మన ధర్మంలో ఒక్కో పండుగకు ప్రత్యేకత, విశిష్ఠత ఉంది. విదేశాల్లో ఉంటున్న మనవారికి మన సంస్కృతీ, సాంప్రదాయాలను, కట్టుబాట్లను సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని తద్వారా మన జీవితాల్లో భాగాలైన 'ఉగాది' లాంటి పండుగ విశిష్ఠతను మన యువతకు తెలుపుదాం. తద్వారా 'వసుధైవ కుటుంబకమ్'. 'సర్వేజనాః సుఖినో భవంతు" అన్న మన సనాతన ధర్మాన్ని ప్రపంచం నలు దిక్కులా చాటుదాం.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా. ఏ పీఠ మెక్కినా ఎవరెదురైనా * పొగడరా నీ తల్లిభూమి భారతిని ,* నిలపరా నీ జాతి నిండు గౌరవము( రాయప్రోలు సుబ్బారావు),. స్వామి వివేకానంద ఉద్బోధించిన రీతిలో ,ఉత్తిష్ఠ, జాగృత. ప్రాప్యవరాన్నివోధిత(Arise, Awake,Stop not till you reach the goal ) మన తెలుగు వారి నూతన సంవత్సర ఉగాది రోజు మనమందరం మన ధర్మ. దేశ. జాతి గౌరవాన్ని విశ్వంలో నలుమూలలా ఇనుమడింప చేద్దామంటూ ప్రతిజ్ఞ గావిద్దాం.





రచన: ఆచార్య మత్స్యరాజ హరగోపాల్



# DIAMOND SPONSOR

Buy? / Sell?



Mahender Alluri

425-241-8181

AlluriRE@gmail.com

www.AlluriRE.com

AlluriRE
All about Real Estate


Experienced, Dedicated, Caring Real Estate Broker



- Dream House
- Investment Property
- Free Consultations
- Free Estimates

Contact Today For Special Offers

Expert in First Time Home Purchase, Luxury Homes, Rental Properties



SKYLINE PROPERTIES, INC.

19515 North Creek Pkwy #214

Bothell, WA 98011

# శుభకృత ఉగాది

ఉగాది లేదా యుగాది - మన తెలుగువారికి తొలి పండుగ. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఈ పండుగను జరుపుకుంటాము. కేవలం మన తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా బెంగాల్, కేరళ, పంజాబ్, మహారాష్ట్ర, అస్సాం రాష్ట్రాలలో కూడా జరుపుకుంటారు. మన పురాణాల ప్రకారం సృష్టికర్త బ్రహ్మ ఈ రోజుననే సృష్టి ప్రారంభించాడట. సోమకాసురుడు బ్రహ్మవద్దనున్న వేదాలను దొంగిలించి సముద్రంలో దాక్కుంటాడు. తనకు సహాయం చేయమని విష్ణువును బ్రహ్మ కోరగా విష్ణుమూర్తి మత్స్యావతారంలో వెళ్ళి సోమకుని ద్రుంచి వేదాలను బ్రహ్మకిస్తాడు. అలా బ్రహ్మకు చైత్రశుద్ధ పాడ్యమి రోజున వేదాలను అప్పగించగా, ఆ రోజునుండి బ్రహ్మ సృష్టి ప్రారంభించాడు అని చెప్తారు.

పంచాంగాలు అంటే తిథి, వార, నక్షత్ర, యోగం, కరణాలు. ఈ ఐదింటిని వివరించేదే పంచాంగం. ఈ రోజున పంచాంగశ్రవణం జరుపుట ఆనవాయితీ.

ఋతువులలో శ్రేష్టమైన వసంతఋతువు ఈ నూతన సంవత్సరంలో తొలిమాసం. ఈ ఋతువులోనే శ్రీరామ జననం, వనవాసానికి వెళ్ళటం, దశరధుని మరణం, సీతాపహరణం, రావణసంహారం, అయోధ్యానగరానికి మరలిరావటం, శ్రీరామ పట్టాభిషేకం వంటి ఎన్నో ముఖ్య సంఘటనలు జరిగాయి. ఈ ఋతువులో చెట్లు చిగుర్చి, పూలు పూస్తాయి. కోకిల పాటలు, సన్నజాజి, మల్లెల పరిమళాలతో ఆహ్లాదభరితమైన వాతావరణం ఏర్పడుతుంది. ప్రకృతిమాత కొత్త అందాలు సంతరించుకుంటుంది.

నేడు ఉదయాన్నే నిద్రలేచి ఇళ్ళు, వాకిళ్ళు శుభ్రపరచుకుని, ఇంటిగుమ్మాలకు మామిడి తోరణాన్ని కట్టి అలంకరిస్తారు. తలస్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు. ఉగాది పచ్చడిని ఎంతో వేడుకగా, ఆనందంగా, ఆర్భాటంగా చేస్తారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి మన తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచిచెడులు, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఈ పచ్చడి తెలియజేస్తుంది. ఈ పచ్చడి కోసం కొత్త కుండ, వేపపువ్వు, చెరకు, అరటిపళ్ళు, మామిడికాయలు, కొత్తచింతపండు, జామకాయలు, కొత్త బెల్లం, పచ్చిమిరపకాయలు, ఉప్పు మొదలైనవి వాడతారు. ఈ పచ్చడికి ఆయుర్వేదంలో ప్రత్యేకస్థానం ఉంది. దీన్ని తినడం వల్ల కఫ, వాత దోషాలు తొలగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఈ పచ్చడిని తినే ముందు

"శతాయు వజ్ర దేహాయ
సర్వ సంపత్ కరాయచ
సర్వారిష్ట వినాశాయ
నింబకం దళ బక్షణం" అనే శ్లోకాన్ని చదువుకోవాలని పెద్దలు చెబుతారు.

2019వ సంవత్సరం వికారి. పేరుకు తగినట్లుగా వికృతంగా నాట్యం చేసింది. 2020వ సంవత్సరం శార్వరి, అంటే చీకటి. ప్రపంచాన్ని అంధకారంలోకి తోసింది. 2021 ప్లవనామ సంవత్సరం, అంటే దాటించునది అని అర్థం. ఈ కఠోర పరిస్థితులను దాటిస్తుంది అని. అదే జరిగింది. 2022వ సంవత్సరం శుభకృత. ఇది శుభాలను కలిగిస్తుంది. కాబట్టి సర్వమానవాళికి, సకలజీవులకు సుఖశాంతులు, ఆనందోత్సాహాలు ప్రసాదించాలని ఆకాంక్షిద్దాం.



సర్వేజనాః సుఖినోభవంతు



రచన: సుభద్ర అయ్యలసోమయాజుల



# స్వ(స్వా)గతం

ఉగాది పండుగ
ఉత్సాహం నిండుగ
నవశకానికి నాందిగ
నూతనతేజం పెంపొందగ
ఆరురుచుల ఆస్వాదం
ఆరంభమాయె ఆహ్లాదం
నూతనపంచాంగ నిర్మాణం
నీ, నా భవితావీక్షణం
పలురకాలతో విందుభోజనం
పరవశించేరు జనం జనం
ఇక ముగిసింది మన గతం
ఇహమున శాంతికి స్వాగతం

రచన: సుభద్ర అయ్యలసోమయాజుల

# DIAMOND SPONSOR





# ఉగాది - శుభముల పునాది

శుభకృత వత్సరమంతయు
విభవుల నొసగునని నమ్మి వేకువ వేళన్
క్షభముల మరువక సతతము
ఖబముల పూజించినను సుఖములిక దక్కున్


క్షభము = కలత పెట్టునది.
ఖబము = గ్రహము.

పద్య తాత్పర్యము:

రానున్నది శుభకృత నామ సంవత్సరము. అంటే పేరుకు తగ్గట్టే శుభములను (విభవము అంటే కూడా శుభములే!) అందిస్తుంది అని ఆశిస్తూ...
ఉగాది పర్వదినాన... వేకువ ఝామున పూజలు చేయాలి.
ఏమని చేయాలీ అంటే...
ఇప్పటి వఱకూ ఏర్పడిన కష్టముల నుంచీ పాఠములను నేర్చుకుంటూ ఇక మీదట అటువంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని.
అలాగే మనకు ముఖ్యమైనటువంటి 3 గ్రహములు - భూమి, సూర్యుడు, చంద్రుడు - వీటిని జాగ్రత్తగా చూసుకుంటూ కొత్త ముప్పులను కొని తెచ్చుకోకుండా ఉంటే జీవితము సుఖమయమవుతుందని అర్థము.

రచన: సోమరాజు (ఇరువంటి) మాధురీ దేవి


# కరోనా బుర్రకథ




కనరా సోదర నేటి  దుస్థితి యోచన జేయుమురా ! తందాన తాన !!
జాలి లేని ఈ కరోనా వైరస్ ఉధృతి జూడుమురా! తందాన తాన !!
మానవజాతి మనుగడ నేడు ప్రశ్నగా నిలిచింది.
వేదనతోనే సకల విశ్వము చేష్టల నుడిగింది! తందాన తాన!!
సర్కారు చెప్పిన చక్కని సలహాలాచరించుమోయీ !
నీడ పట్టున ఉండుచు నిత్యము శాంతిని పొందుమురా !! తందాన తాన !!
గడపదాటి నీ వింటిని వీడి వెళ్ళబోకుమయ్యా!
పొంచి ఉన్నది. మహమ్మారియేబలి కావద్దయ్యా!!
కనరా సోదర నేటి దుస్థితి యోచన చేయుమురా !
జాలి లేని ఈ కరోనా వైరస్ ఉధృతి జూడుమురా!!
నేడు భారత దేశములోనే కాదు, విశ్వమంతటా ఒకమాట ప్రతిధ్వనిస్తున్నది
అదే కరోనా ! కరోనా ! కరోనా ! ఈ భూతం జడలు విప్పి కరాళ నాట్యం చేస్తున్నది
దీన్ని మనమంతా ఏకమై ఎదుర్కోవాలి. దరిదాపులలో లేకుండా పారద్రోలాలి
దానికి ఏం చేయాలంటే
గుంపులలోన చొరబడకుండా ! తందానా తానె తందానా !!
మనుషుల మధ్య దూరం పెంచి! తందానా తానె తందానా !!




సబ్బుని రుద్ది నురగను దీసి ! తందానాతాని తందానా !
చేతులు తరచుగ శుభ్రంచేసి, తందానా తానె తందానా!!
మాస్కు ధరించి మార్కెట్టు కేగి వేగంగా వచ్చేయరా !!
కనరా సోదర నేటి దుస్థితి యోచన జేయుమురా !!
ఈ కరోనా వ్యాధి లక్షణాలు ఏమనగా: జ్వరం, జలుబు, దగ్గుతో మొదలయ్యి
కొన్ని రోజులకు శ్వాస తీసుకోవడానికి కష్టంగా ఉంటుందట! ఇది ఒకరి నుంచి
మరొకరికి సంక్రమించే వ్యాధి కాబట్టి దాని బారిన పడకుండా జాగ్రత్తలు
తీసుకోవడమే ఉత్తమమైన మార్గం.
వ్యాధి లక్షణాలు కనబడగానే ! తందానా తానె తందానా !!
వైరస్ వైద్యశాల కేగాలి! తందానా తానె తందానా !!



*రచన*
*రాంపల్లి నరసింహా రావు*


DIAMOND SPONSOR
At the heart of Quality & Goodness
DOORSTEP DELIVERY
24x7 ONLINE SHOPPING
MOST TRUSTED INDIAN STORE
Apna Bazar
Fresh Produce • Groceries • Organic
BELLEVUE | BOTHELL | KENT | SAMMAMISH
contact@apnabazarstores.com
apnabazarstores.com
Entire Apna
azar Store Online
Delivery As Fast As 2 Hours
Free In-Store Pick Up
100% GUARANTEE
Satisfaction Guaranteed

# కోయిలా కూయవే హాయిగా...

కోయిలా కూయవే హాయిగా
చైత్రం చైతన్యానికి నేత్రం
కోటిఆశల కొంగ్రొత్త ఉగాదికై ఆత్రం
నీ సుస్వరాల గాత్రమే సూత్రం
కోయిలా  కూయవే హాయిగా

మమతలే మా మతమనీ
మానవతే  మా, నవతనీ
అందాల బంధాలే అనుబంధాలనీ
పొందులే విందులై విలసిల్లాలనీ
కోయిలా కూయవే హాయిగా

విరిసిన తెల్లని వేపపువ్వులా
మురిసే చిరునవ్వులు చిగురించేలా
షడ్రుచుల అభిరుచులు నెరవేరేలా
కోయిలా కూయవే హాయిగా

ప్రపంచ శాంతి, క్రాంతి గీతికగా
శోభల శుభాల శుభాకాంక్షగా
జోరైన హుషారైన శుభకృతుగా
మాస్క్ మాటు కాకుండా నేరుగా

మా నవ మానవులు గొంతు కలుపుతుంటే
కోయిలా కూయవే హాయిగా

ఉగాది
శుభాకాంక్షలతో



**శేషగిరిరావు నిడసనమెట్ల**
**విశ్రాంత రాజప్రధానోపాధ్యాయ**

## DIAMOND SPONSOR




## చిత్రలేఖనం



భరత్ కుమార్ అరెకపూడి



స్వాతి మాన్యం




M.విరాట్ చంద్ర సింహా



ప్రవీణ్ కుమార్ అప్పని




తమన్వి రెడ్డి



క్రిషివ్ ఆనివిళ్ళ



ప్రత్యుష .T



సృజన మాధవ్

## చిన్న పిల్లల సరదా పదవినోదం

| సంఖ్య | 1 | 2 | 3 | ఆధారం |
|---|---|---|---|---|
| 1 | అ | | టి | ఒక పండు |
| 2 | మా | | టి | ఏనుగును నడిపే వాడు |
| 3 | ని | | టి | గత సంవత్సరపు |
| 4 | పె | | టి | ఇంటి వెనుక భాగానికి సంబంధించి |
| 5 | ది | | టి | కాగడా లాంటిది |
| 6 | సం | | టి | పేద వారి తినుబండారం |
| 7 | చీ | | టి | వెలుతురు లేని స్థితి |
| 8 | ప | | టి | తూర్పుకు వ్యతిరేక దశ లో |
| 9 | ని | | టి | గత దినపు |
| 10 | చె | | టి | వినబడక పోవడం |
| 11 | అ | | టి | శారీరిక దుర్బలత |

# DIAMOND SPONSOR



# 2022-2023 శ్రీ శుభకృత్ నామ సంవత్సర గంటల పంచాంగం

- శ్రీ శుభకృత్ నామ సంవత్సరం 02-ఏప్రిల్ -2022 న ప్రారంభమై 21-మార్చ్-2023 న ముగుస్తుంది.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సర నాయక - ఉపనాయక గ్రహములు: రాజు - శని, మంత్రి - గురువు, సేనాధిపతి - బుధుడు, సస్యాధిపతి - శని, ధాన్యాధిపతి - శుక్రుడు, ఆర్ఘాధిపతి- బుధుడు, మేఘాధిపతి - బుధుడు, రసాధిపతి - చంద్రుడు, నీరసాధిపతి - శని, పశుపాలకుడు - బలరాముడు, పురోహితుడు - రవి, పరీక్షకుడు - శని, గ్రామ పాలకుడు - శని, అశ్వాధిపతి - గురువు, దేవాధిపతి - శని, వస్త్రాధిపతి- చంద్రుడు , రత్నాధిపతి - బుధుడు, మృగాధిపతి - బుధుడు.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఫలితం: 60 తెలుగు సంవత్సరాలలో శ్రీ శుభకృత్ నామ సంవత్సరం 36 వ సంవత్సరం. శ్రీ శుభకృత్ నామ సంవత్సరమునకు అధిపతి గురువు. శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో ప్రపంచం అంతా సుఖ జీవనం ఏర్పడుతుంది. సస్యాభివృద్ధి మరియు పశువృద్ధి ఏర్పడుతుంది. ప్రజా జీవితం అనేక ఉత్సవ కాంతులతో, ఆనందములతో ప్రకాశిస్తుంది. కోవిడ్ ముప్పు తొలగుతుంది. రోగ సమస్యలు తగ్గుతాయి. ప్రపంచ పర్యాటక రంగం తిరిగి వైభవాన్ని పొందుతుంది. చక్కటి వర్షపాతం ఉంటుంది. అయిననూ పంటల ధరలు అధికంగా ఉండును. నల్లని ధాన్యముల వలన అధిక లాభములు పొందగలరు. రజితం , సువర్ణ ధరలు అందుబాటులో ఉంటాయి. ఉత్తర భారతమున మూడు పర్యాయాలు భారీ అగ్ని ప్రమాదాలు సంభవించును.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శుక్ర మూడమి సమయం: 15 -సెప్టెంబర్-2022 న ప్రారంభమై 4-డిసెంబర్-2022 న పూర్తి అగును.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో గురు మూడమి సమయం: ఈ సంవతరంలో గురు మూడమి ఏర్పడలేదు.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో వాస్తు కర్తరి సమయములు: 04 మే 2022 నుండి 10 మే 2022 వరకు డొల్లు కర్తరి. 11 మే 2022 నుండి 29 మే 2022 వరకు నిజ కర్తరి.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో మకర సంక్రాంతి సమయం: 14 జనవరి 2023 రాత్రి 08.30 గంటలకు రవి మకర రాశిలోనికి ప్రవేశించును. ఈ సమయం నుండి ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభం అగును. సూర్యాస్తమయం తదుపరి మకర సంక్రమణ జరిగింది. కావున 15-జనవరి-2023 బ్రహ్మ ముహూర్తం నుండి పితృ దేవతలకు మీ కుటుంబ ఆచారమును బట్టి పూజాదికార్యములను నిర్వహించవలసి ఉంటుంది. 15 వ తేదీనే సంక్రాంతి పండుగను నిర్వహించవలసి ఉంటుంది. ఈ సంవత్సరం సంక్రాంతి పురుషుడు "రాక్షస నామకుడు". సంక్రాంతి పురుషుడు రాక్షస నామకుడు అగుట వలన మద్యం తో వ్యాపారాలు చేయు వారు అధికంగా లాభపడతారు.
- ప్రాణహిత నది పుష్కరములు: శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో 13 ఏప్రిల్ 2022 వ తేదీ మధ్యాహ్నం 02.49 నిముషాలకు గురు గ్రహం మీనరాశి లోనికి ప్రవేశించడంతో పవిత్ర ప్రాణహిత నదికి పుష్కరాలు ప్రారంభం అవుతాయి

- చైత్ర మాసం 2 ఏప్రిల్ 2022 న ప్రారంభమై 30 ఏప్రిల్ 2022 న ముగియును.
- వైశాఖ మాసం 1 మే 2022 న ప్రారంభమై 30 మే 2022 న ముగియును.
- జ్యేష్ఠ మాసం 31 మే 2022 న ప్రారంభమై 29 జూన్ 2022 న ముగియును.
- ఆషాడ మాసం 30 జూన్ 2022 న ప్రారంభమై 28 జూలై 2022 న ముగియును.
- శ్రావణ మాసం 29 జూలై 2022 న ప్రారంభమై 27 ఆగష్టు 2022 న ముగియును.
- భాద్రపద మాసం 28 ఆగష్టు 2022 న ప్రారంభమై 25 సెప్టెంబర్ 2022 న ముగియును.
- ఆశ్వీయుజ మాసం 26 సెప్టెంబర్ 2022 న ప్రారంభమై 25 అక్టోబర్ 2022 న ముగియును.
- కార్తీక మాసం 26 అక్టోబర్ 2022 న ప్రారంభమై 23 నవంబర్ 2022 న ముగియును.
- మార్గశీర్ష మాసం 24 నవంబర్ 2022 న ప్రారంభమై 23 డిసెంబర్ 2022 న ముగియును.
- శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో పుష్య మాసం 24 డిసెంబర్ 2022 న ప్రారంభమై 21 జనవరి 2023 న ముగియును.
- మాఘ మాసం 22 జనవరి 2023 న ప్రారంభమై 20 ఫెబ్రవరి2023 న ముగియును.
- ఫాల్గుణ మాసం 21 ఫెబ్రవరి 2023 న ప్రారంభమై 21 మార్చ్ 2021 న ముగియును

## DIAMOND SPONSOR






# మేషరాశి వార్షిక రాశి ఫలాలు 2022

అశ్విని నక్షత్రం 1,2,3,4 పాదములు లేదా భరణి నక్షత్రం 1,2,3,4 పాదములు లేదా కృత్తిక నక్షత్రం 1వ పాదములో జన్మించినవారు మేషరాశికి చెందును

**ఆదాయం - 14, వ్యయం - 14 , రాజ పూజ్యం - 03, అవమానం - 06**

మేషరాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-ఏప్రిల్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరం లో గురు గ్రహం పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారు. గురు గ్రహం వలన వృధా గా దూర ప్రాంత ప్రయాణాలు చేయవలసి వచ్చును. కుటుంభ సభ్యుల కొరకు, వారికి సంభందించిన శుభ కార్యముల కొరకు అధికంగా ధనం ఖర్చు పెట్టవలసి వస్తుంది. దైవ సంబంధ కార్యముల కోసం, అనాధల కోసం శారీరకంగా శ్రమ పడుదురు. మీ ఉదార గుణం, సేవా స్వభావం వలన  సమాజంలో కీర్తి ప్రతిష్టలు ఆర్జించేదరు. మేషరాశి కి చెందిన చిన్న పిల్లలు ఈ సంవత్సరం  అంతా తరచుగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొనును. రాజకీయ నాయకులు డాంభికంగా ప్రవర్తించెదురు. ప్రజా వ్యతిరేకత వలన బాధ పడుదురు.  సంతాన ప్రయత్నాలు చేయు వారికి నిరాశ ఎదురగును. వంశ పెద్దల ఆశీస్సులు , దైవ అనుగ్రహం అవసరం. మీ మిత్ర వర్గం నుండి  మీరు విడిపోవు సూచనలు ఉన్నవి. భాగస్వామ్య వ్యాపారాలు చేయు వారు ఆర్ధిక - యాజమాన్య విషయాలలో జాగ్రత్త వహించుట మంచిది. మొత్తం మీద మేషరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో గురు గ్రహం అనుకూల ఫలితాలు ఇవ్వదు

మేషరాశి వారికి శ్రీ శుభకృత  నామ సంవత్సరంలో శని సంవత్సరం అంతా చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పరచును. సొంత ఇంటి కొరకు ఆలోచిస్తున్నవారికి అతి చక్కటి గృహ సౌఖ్యం ఈ సంవత్సరం ఏర్పడుతుంది. లోహ సంబంధ వ్యాపారములు, నల్లని భూములు, నల్లని ధాన్యాలతో వ్యాపారం చేయువారికి మిక్కిలి లాభములు లభించును. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు చేయువారికి, ఇతర దేశ పౌరసత్వ ప్రయత్నాలు చేయు మేషరాశి వారికి ఈ సంవత్సరం శని వలన అనుకూల ఫలితాలు ఏర్పడును. (వ్యక్తి గత జాతకం లో శని బలం లేని వారికి ఇది వర్తించదు). ప్రభుత్వ ఉద్యోగులకు ఆశించిన ప్రమోషన్లు లభిస్తాయి. అయితే మేషరాశి వారికి శ్రీ శనైచ్చరుడు ఈ సంవత్సరం మాతృ వర్గ విషయాలలో దుఃఖం ఏర్పరచడానికి సూచనలు అధికంగా ఉన్నవి. మాతృ వర్గీయుల ఆరోగ్య విషయాలలో ఈ సంవత్సరం అంతా సదా జాగ్రత్త వహించవలెను. వ్యక్తిగత ఆరోగ్య విషయాలలో సమస్యలు ఎదుర్కొంటున్న వారికి 18-జనవరి-2023 నుంచి ఆశించిన ఉపశమనం లభిస్తుంది. శారీరక బాధల నుంచి బయట పడతారు. వైద్య విద్య అభ్యసించాలి అని ప్రయత్నిస్తున్న విద్యార్ధులకు 18-జనవరి-2023 తదుపరి అతి చక్కటి అనుకూల కాలం లభిస్తుంది. నూతన వాహన కొనుగోలుకు కూడా ఈ కాలం అనుకూలత ఏర్పరచును. రాజ్యాంగ పదవులలో ఉన్న వారికి ప్రభుత్వం వలన మిక్కిలి లాభములు ఏర్పడును.  శ్రీ శుభకృత నామ సంవత్సరంలో మేషరాశి వారికి ఏలినాటి శని దశ లేదు.



# వృషభరాశి వార్షిక రాశి ఫలాలు 2022

మీ జన్మ నక్షత్రం కృత్తిక 2,3,4 పాదములు లేదా రోహిణి 1,2,3,4 పాదములు లేదా మృగశిర 1,2 పాదములలో ఒకటి ఐయిన మీది వృషభరాశి.

**ఆదాయం - 08 వ్యయం - 08, రాజ పూజ్యం - 06, అవమానం - 06**

వృషభరాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరం అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం అతి చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పరచును. కుటుంబంలో మీ పలుకుబడి పెరుగుతుంది. న్యాయవంతంగా విశేషమైన ధన - భూ సంపదలు ఏర్పరచు కొనగలరు. మిత్ర వర్గం వలన ఉద్యోగ లాభాలు పొంది నిరుద్యోగ కష్టాల నుంచి బయట పడతారు. ఆధ్యాత్మిక స్వభావం అలవడుతుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల వలన బాధ పడుతున్న వారికి ఉపశమనం లభిస్తుంది. సంతాన ప్రయత్నాలు చేయు వారికి చక్కని పుత్ర సంతాన సౌఖ్యం లభిస్తుంది. ( పుత్ర సంతానం పొందు విషయంలో జీవిత భాగస్వామికి కూడా వ్యక్తిగత జాతకంలో గురు గ్రహ బలం ఉండాలి). వ్యాపార రంగంలోని వారికి ఆర్థిక లాభాలు పుష్కలంగా ఉన్నవి. కళా రంగంలోని వారికి ముఖ్యంగా సంగీత సాధకులకు ఈ శుభకృత్ నామ సంవత్సరం అఖండ విజయాలను ఏర్పరుస్తుంది. వృషభ రాశి వార్కి ఈ సంవత్సరం అన్ని పౌర్ణమి రోజులు విశేషంగా కలసి వస్తాయి. అదేవిధంగా రాజకీయ నాయకులకు, వైద్యులకు ఈ సంవత్సరం అత్యంత లాభకరంగా ఉండును.

వృషభరాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో శని గ్రహం మిశ్రమ ఫలితాలు ఏర్పరచును. 17-జనవరి-2023 వరకూ ఇబ్బందులను కలుగ చేయును. న్యాయస్థానములందు అపజయం, శత్రువుల వలన మానసిక అశాంతి, అదృష్ట హీనత వలన చిన్న విషయాలకు కూడా అధికంగా కష్ట పడవలసిన పరిస్థితులు ఎదురగును. పితృ వర్గీయులకు ఈ కాలం మంచిది కాదు. పక్షవాత సంబంధ ఆరోగ్య సమస్యలు ఎదురగు సూచనలు అధికంగా ఉన్నవి. వారసత్వ సంపద విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. ఖర్చులను అదుపులో పెట్టుకొనుట నేర్చుకోవాలి. మంత్ర శాస్త్రాన్ని అవహేళన చేయకూడదు. 18-జనవరి-2023 నుంచి శనైశ్చరుడు చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పరుస్తారు. ముఖ్యంగా ఉద్యోగ జీవులకు మంచి చేయును. ఉద్యోగ ఉన్నతి లేదా జీతంలో పెరుగుదల ఆశించవచ్చు. కోరుకున్న ప్రదేశానికి స్థాన చలనం లభిస్తుంది. వ్యవసాయ ఆధారిత జీవనం చేయువారికి కూడా ఆకస్మిక ధన లాభములు లభించును. సన్యాస ఆశ్రమం తీసుకొనవలెను అని అనుకొనేవారికి, ఆధ్యాత్మిక జీవనంలో గురు పరిచయ భాగ్యం కొరకు ఎదురుచూస్తున్న వారికి ఈ కాలం అత్యంత అనుకూల కాలం. అయితే నూతన వ్యాపార ప్రారంభాలకు ఈ సంవత్సరం అంత అనుకూల కాలం కాదు. నూతన వ్యాపారాలు అనుకున్న విధంగా లాభించవు. శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో వృషభరాశి వార్కి ఏలినాటి శని దశ లేదు.



# DIAMOND SPONSOR


BUILDING MINDS.
UNLOCKING FUTURES.

Best in Class Education Center™
powered by Adaptively™

1ST THROUGH 8TH GRADE

$22 FOR YOUR FIRST MONTH!

MATH & ENGLISH TUTORING

WWW.ADAPTIVELYEDUCATION.COM
CALL: 425-368-3008

WEEKLY CLASSES

PERSONALIZED LEARNING

PASSIONATE TEACHERS

IN-PERSON CLASSES OFFERED AT BELLEVUE, BOTHELL, & REDMOND RIDGE

CHARTS & REPORTS TO TRACK YOUR STUDENT'S PROGRESS

SCAN CODE TO ENROLL!

SCAN ME



Discount applicable for one subject per student for new students only. Each additional subject would be charged at the standard pricing (starting at $130/month). Promotion expires on 8/31/2022.

# మిథునరాశి వార్షిక రాశి ఫలాలు 2022

**మృగశిర 3,4 పాదములు లేదా ఆరుద్ర 1,2,3,4 పాదములు లేదా పునర్వసు 1,2,3 పాదములలో జన్మించిన వారు మిథునరాశికి చెందును**

**ఆదాయం - 11 వ్యయం - 05 రాజ పూజ్యం - 02 అవమానం - 02**

మిథున రాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అతి చక్కటి ప్రోత్సాహమంతమైన ఫలితాలు లభించును. విద్యార్ధులకు ఆశించిన విద్యారంగంలో ప్రవేశం ఏర్పడును. విద్వాంసులతో స్నేహ బాంధవ్యాలు లభించుట వలన అపార జ్ఞాన సంపదను ఆర్జించేదురు. గుత్తేదారులకు భారీ ప్రభుత్వ కాంట్రాక్టులు లభించును. ఆభరణాల వ్యాపారం ముఖ్యంగా రత్న భుషనాదుల సంబంధ వ్యాపారం చేయు వారు ఈ సంవత్సరం మిక్కిలి లాభములను ఆర్జించేదురు. మిథునరాశి కి చెందిన స్త్రీలు మిక్కిలి పుర్వాచారం పాటించి ఇతరుల మెప్పు పొందెదరు. ఉద్యోగ జీవనం లోని వారికి మంచి హోదా కలిగిన నూతన ఉద్యోగ అవకాశములు లభించును. ప్రభుత్వ ఉద్యోగం కొరకు శ్రమిస్తున్న వారికి ఈ సంవత్సరం తప్పక ప్రభుత్వ ఉద్యోగం లభించును. గురు గ్రహం మీ ఆకాంక్షలను నేరవేర్చును.

మిథునరాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో శని గ్రహం వలన మిశ్రమ ఫలితాలు ఏర్పడును. 17-జనవరి-2023 వరకూ అంతగా అనుకూల ఫలితాలు ఏర్పడవు. శారీరక బలహీనత బాదించును. వాహన ప్రమాదాల నుంచి తప్పించుకుందురు. కానీ ఆయుర్దాయానికి ప్రమాదం ఉండదు.  కష్టం మీద పనులు పూర్తి అగును. శ్వాశ సంబంధ అనారోగ్య చికాకులు, సంతాన సంబంధ ప్రయత్నాలు విఫలం అగుట, దురలవాట్ల వలన అగౌరవం, పూర్వపు కాలంలో లభించిన వారసత్వ సంపదలో కొంత వ్యయం అగుట, శ్రమకు తగిన గుర్తింపు లభించకపోవుట వంటి సమస్యలు ఏర్పడును. 18-జనవరి-2023 నుంచి శని మంచి ఫలితాలను ప్రసాదించును. వ్యాపారస్తులు వ్యాపార విస్తరణ చేయుదురు. భాత్రు వర్గ సహకారం వలన జీవిత సమస్యల నుంచి బయట పడతారు. విదేశీ నివాస ప్రయత్నాలు, విదేశీ విహార యాత్రల కొరకు చేయు ప్రయత్నాలు ఫలించును. గత కాలంలో పోగొట్టుకున్న జీవిత భాగస్వామి స్వర్ణ ఆభరణాలు తిరిగి ఏర్పరచుకొంటారు. మిథునరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో ఏలినాటి శని దశ లేదు.

మిథునరాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో రాహువు వలన అనుకూల ఫలితాలు, ఆశించిన జీవన అభివృద్ధి లభించును. రక్షక దళాలలో పనిచేయు వారికి అతి చక్కటి పదోన్నతి లభించును. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు చేయు వారికి తప్పక విదేశీ ఉద్యోగం లభించును. వ్యాపారస్తులు నైతిక నియమాలు విస్మరించి ధనార్జన చేయుదురు. నూతన దంపతుల సంతాన ప్రయత్నాలకు రాహువు చక్కటి సంతాన సౌఖ్యం ఏర్పరచును. న్యాయస్థానాలలో శత్రువులపై తప్పక విజయం లభించును. స్త్రీలు చక్కటి కార్య దక్షత ప్రదర్శించి కుటుంబ సభ్యుల మెప్పును పొందుతారు.



# కర్కాటక రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**పునర్వసు నక్షత్ర 4వ పాదం లేదా పుష్యమి నక్షత్ర 1,2,3,4 పాదములు లేదా ఆశ్లేష నక్షత్ర 1,2,3,4 వ పాదములలో జన్మించిన వారు కర్కాటక రాశికి చెందును**

**ఆదాయం - 05, వ్యయం - 05, రాజ పూజ్యం - 05, అవమానం - 02**

కర్కాటక రాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా ఆశించిన ఆయురారోగ్య భాగ్యములు సంపూర్ణంగా లభించును. గురువు కర్కాటక రాశి వారికి విశేష కీర్తి ప్రతిష్టలను, ప్రభుత్వ సన్మానములను ఏర్పరచును. రాజకీయ రంగంలోని వారికి రాజ సమాన హోదా లభింప చేయును. (వ్యక్తిగత జాతకంలో గజకేసరి యోగం ఉండవలెను. లేనిచో కొద్దిపాటి హోదా కలిగిన స్వల్పకాలిక పదవి మాత్రమే లభించును.) గ్రంధ రచనల పట్ల ఆసక్తి ఉన్న వారికి ఈ సంవత్సరం అతి చక్కటి అనుకూలత ఏర్పరచును. నూతన భూ లేదా గృహ సంపద ఏర్పరచు కొనవలననే కోరిక ఈ సంవత్సరం ఫలించును. స్వధర్మం పట్ల, ఆచార వ్యవహారాల పట్ల ప్రీతి కలిగి పుణ్య కార్యములు చేయుదురు. వారసత్వ సంపదకు సంబంధించిన వివాదాలు ఊహించని రీతిలో సులువుగా పరిష్కారం అవుతాయి. మీ శ్రమకు తగిన గుర్తింపు, ఆశించిన ఫలితం లభిస్తాయి. ఆర్ధిక ఋణాలు తీర్చివేస్తారు.
కర్కాటక రాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో శని అంతగా యోగించరు. శనైచ్చరుని ప్రతికూల ప్రభావం వలన ఆనారోగ్య మూలక ధన వ్యయం ఎదురగును. వైవాహిక జీవనంలో గొడవలు తరచుగా ఏర్పడును. జీవిత భాగస్వామి వ్యవహారాలలో ఆర్ధిక పరంగా దురాశ పనికి రాదు. మీపై జీవిత భాగస్వామి కి ఉన్న విశ్వాసం కోల్పోవు సూచనలు ఉన్నవి. ప్రధమ వివాహం నష్టపోయి మరల వివాహం కొరకు ప్రయత్నిస్తున్న వారికి మాత్రం ఈ సంవత్సరం శనైచ్చరుడు పునర్వివాహ యోగం కలుగ చేయును. విదేశీ జీవన ప్రయత్నాలు చేయువారికి ప్రారంభంలో అనేక అవరోధాలను ఏర్పరచును. విద్యార్థులు శ్రమానంతర విజయాలను పొందుదురు. కర్కాటక రాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో ఏలినాటి శని దశ లేదు.

కర్కాటక రాశి వారికి శ్రీ శుభకృత నామ సంవత్సరంలో రాహువు కొద్దిపాటి ప్రతికూల ఫలితాలు ఏర్పరచును. అతి కాముకత వలన వైవాహిక జీవనంలో భ్రష్టత్వం ఏర్పరచును. అన్ని విషయాలలో గర్వంతో ప్రవర్తించుట మంచిది కాదు అని అనుభవపూర్వకంగా తెలుసుకొంటారు. యువత తగాదాలందు ఇష్టత కలిగి ఉండి ప్రగల్భాలు ఆడుట వలన అపఖ్యాతి పాలగుదురు. నీతి నియమములు విడిచి పెట్టుట మంచిది కాదని కూడా అనుభవ పూర్వకంగా తెలుసుకొందురు. కర్కాటక రాశి వారికి నూతన వాహన కొనుగోలు ప్రయత్నాలకు రాహువు ఈ సంవత్సరం సహకరించును.



# DIAMOND SPONSOR



# సింహ రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**మఖ 1,2,3,4 పాదములు లేదా పుబ్బ 1,2,3,4, పాదములు లేదా ఉత్తర 1వ పాదంలో జన్మించిన వారు సింహరాశికి చెందును**

**ఆదాయం - 08, వ్యయం - 14, రాజ పూజ్యం - 01, అవమానం - 05**

సింహరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన ఎక్కువగా ప్రతికూల ఫలితాలే ఎదురగును. కుటుంబ సంబంధ వ్యవహారముల వలన ఆర్థిక వ్యయం అధికంగా ఉండును. పెద్దల పట్ల సదా వినయం కలిగి ప్రవర్తించవలెను. లేనిచో కుటుంబ పెద్దలతో తీవ్ర విభేదాలు ఎదురగును. వ్యాపారస్తులు ఈ సంవత్సరం నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభించకుండా ఉండుట మంచిది. శారీరక శుభ్రత లోపించుట వలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొందురు. సరైన సమయానికి మందబుద్ధి ఏర్పడుట వలన సంభాషణల్లో మీ మాట చెల్లదు. జీవన మార్గములో తరచుగా సుఖ హీనత ఎదుర్కొందురు. అయితే గురువు ఈ సంవత్సరం మీకు తరచుగా పుణ్య క్షేత్ర సందర్శనా భాగ్యం ఏర్పరచును. ఈ సంవత్సరం సింహరాశి నందు జన్మించిన వారికి పూర్ణాయువు లభించును. మొత్తం మీద ఈ సంవత్సరం సింహరాశి వారికి గోచార రీత్యా గురు గ్రహ బలం అంత అనుకూలంగా లేదు.

సింహరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శని గ్రహం వలన మిశ్రమ ఫలితాలు ఏర్పడును. 17-జనవరి-2023 వరకూ శనైచ్చరుడు అనుకూల ఫలితాలు ఏర్పరచును. ఆర్థికంగా ఋణాలు తీర్చివేస్తారు. కోర్టు వ్యవహారాలలో స్థిరాస్తి లాభములు ఏర్పడును. సొంత మనుష్యుల వలన అధికంగా నరఘోష ఎదుర్కొందురు. ఉద్యోగ జీవనంలో సామాన్య ఫలితాలు పొందుదురు. 18-జనవరి-2023 నుంచి శని సింహరాశి వారికి పూర్తిగా ప్రతికూల ఫలితాలు ఏర్పరుస్తారు. అవివాహితుల వివాహ ప్రయత్నాలు విఘ్నాలు ఎదుర్కొనును. జీవిత భాగస్వామికి తరచుగా ఆరోగ్య సంబంధ సమస్యలు ఏర్పరచును. అన్య స్త్రీ సంబంధ వ్యవహారముల వలన అపఖ్యాతి - అవమానములు ఎదురగును. విదేశాలలో నివసిస్తున్న వారికి అన్య జాతీయుల మైత్రి వలన మాత్రం లాభములు ఏర్పరచును. పరదేశములందు స్థిర నివాసం లభింప చేయును. సింహరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో ఏలినాటి శని దశ లేదు.



# కన్యా రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**ఉత్తర 2,3,4 పాదములు లేదా హస్త 1,2,3,4 పాదములు లేదా చిత్త 1,2 పాదములలో జన్మించిన వారు కన్యారాశి కి చెందును**

**ఆదాయం 11, వ్యయం - 05, రాజ పూజ్యం - 04, అవమానం - 05**

కన్యారాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన అతి చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పడును. విద్యార్థులకు చదువు లందు మిక్కిలి విజయములు ఏర్పరచును. నూతన శాస్త్రములు అభ్యసించి ఉన్నతమైన ఉద్యోగ జీవితాన్ని పొందునట్లు చేయును. ఇప్పటికే ఉద్యోగ జీవనంలో ఉన్న వారికి నూతన కోర్సులు చేయుట కూడా విశేషంగా కలసి వచ్చును. ఉద్యోగ జీవనంలో నూతన అధికారాలు లేదా ఆశించిన ప్రమోషన్లు ఈ సంవత్సరం లభిస్తాయి. అవివాహితులకు సద్గుణాలు కలిగిన, ఆకర్షణీయమగు వర్చస్సు కలిగిన జీవిత భాగస్వామి ని లభింప చేయును. వైవాహిక జీవనంలో సమస్యలు తగ్గును. మధ్యవర్తిత్వ సంబంధ వ్యాపారములు చేయువారికి అధిక లాభములు లభించును. కన్యారాశి పురుషులు ఈ సంవత్సరం స్త్రీ ములకంగా లాభపడుదురు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

కన్యారాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శనైచ్చరుని వలన మిశ్రమ ఫలితాలు ఏర్పడును. 17-జనవరి-2023 వరకూ అనుకూల ఫలితాలు ఏర్పరచును. ఆర్థిక సమస్యల నుంచి బయట పడతారు. శ్రమించిన కార్యములలో విజయం లభిస్తుంది. ఆరోగ్య సమస్యలు తగ్గును. శత్రువులపై విజయం లభిస్తుంది. 18-జనవరి-2023 నుంచి ప్రతికూల ఫలితాలు ఏర్పడతాయి. తక్కువ స్థాయి వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుట వలన నష్టములు ఎదుర్కొందురు. సంతాన సంబంధ అనారోగ్యత మానసికంగా భయం కలుగచేయును. డాంబికంగా ప్రవర్తించుట వలన వృథాగా ధనం వ్యయం అగును. ఈ కాలంలో ఇతరుల తప్పులు ఎత్తి చూపుట లేదా ఇతరులను విమర్శించుట వలన తీవ్ర ప్రతికూలత ఎదుర్కొంటారు. మాటను అదుపులో పెట్టుకొని ప్రవర్తించాలి. సంతాన ప్రయత్నాలు చేయువారు శనికి శాంతి జపములు జరిపించుకొనుట మంచిది. కన్యారాశి వారకి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో ఏలినాటి శని దశ లేదు.

కన్యారాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో రాహువు వలన అనుకూల ఫలితాలు ఏర్పడవు. అనేక చికాకులు ఎదుర్కొందురు. సర్పం, తేలు వంటి విష కీటకాల వలన ప్రమాదాలు ఎదురగు సూచనలు ఉన్నవి. అన్యాయంగా లేదా లంచముల ద్వారా ధనార్జన చేయు వారికి ఈ సంవత్సరం ఇబ్బందులు తప్పవు. జూదంలో నష్టములు ఎదురగును. స్త్రీలకు గర్భ సంబంధ అనారోగ్యత వలన , పురుషులకు వృషణ సంబంధ సమస్యల వలన శస్త్ర చికిత్స జరుగు సూచన ఉన్నది. అల్ప బుద్ధి కలిగిన మిత్రులను విడిచిపెట్టుట మంచిది.



# GOLD SPONSORS






# తులా రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**చిత్త 3,4 పాదములు లేదా స్వాతి 1,2,3,4 పాదములు లేదా విశాఖ 1,2,3 పాదములులో జన్మించినవారు తులారాశికి చెందును**

**ఆదాయం - 02, వ్యయం - 08, రాజ పూజ్యం - 07, అవమానం - 05**

తులారాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన తగాదాలలో విజయం, కీర్తి ప్రతిష్టలు సంపాదించుకోవాలి అనే అధిక కోరికను, చిన్న వయస్సులోనే చందాస స్వభావం అలవడుటను, విద్యార్ధులకు విద్య నుంచి ఇతర వ్యాపకాలపై దృష్టి మరలునట్లు చేయుట, సంగీత రంగంలోని కళాకారులకు భాగ్య హీణత వంటి ఫలితాలు ఎదురగును. గురువు వలన ఇతర తీవ్ర సమస్యలు ఏర్పడవు.

తులారాశి వారకి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శని వలన బాగా కలసి వస్తుంది. ముఖ్యంగా భూ , గృహ సంపదలు ఆశించిన విధంగా ఏర్పరచుకొనగలరు పరదేశ స్థాన చలన ప్రయత్నాలు ఈ సంవత్సరం విజయవంతం అవుతాయి. మాతృ వర్గీయుల ఆరోగ్య విషయంగా మాత్రం కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మీ ఆలోచనా విధానం మెరుగు పడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు సౌఖ్యం మాత్రం ఉండదు. పనిభారం అధికం అవుతుంది. సంవత్సరం ద్వితియార్ధంలో ఉన్నత అధికారుల వలన బాధలు ఎదురగును. ఆర్ధిక విషయాలలో అత్యాశ వలన దుఃఖములు ఎదుర్కొందురు. రాజకీయ నాయకులకు సంవత్సరం అంతా మానసిక ఆందోళన ఎదురగును. ప్రజా వ్యతిరేకత ఎదుర్కొందురు. వ్యాపార రంగంలోని వారికి సామాన్య ఫలితాలు ఎదురగును. సంతాన ప్రయత్నాలు చేయు వారికి జూలై 2022, ఆగష్టు 2022, నవంబర్ 2022, జనవరి 2023 మాసములు సంతాన సౌఖ్యం ఏర్పరచును. శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో తులారాశి వారికి ఏలినాటి శని దశ లేదు.

తులారాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో రాహువు వలన వైవాహిక జీవనంలో ఇబ్బందులు ఎదురగును. ఈ సంవత్సరం అంతా జీవిత భాగస్వామి తో గౌరవంగా విదేయతతో మెలగాలి. నీచ లేదా అల్ప బుద్ధి కలిగిన వ్యక్తులతో పరిచయాల వలన కుటుంబ జీవనం పాడుచేసుకొను సూచనలు ఉన్నవి. అవివాహితుల వివాహ ప్రయత్నాలు అంత త్వరగా ఫలించవు. శ్రీకాళహస్తి లేదా రామేశ్వరం లో రాహు దోష నివారణ పూజలు జరిపించుకొనుట వివాహ సంబంధాలలో ఇబ్బందులను తొలగిస్తుంది. ఆర్ధిక అంశాలలో రాహువు వలన ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు ఏర్పడవు. రాహు ప్రభావం వలన తులారాశి వారు ఈ సంవత్సరం కొద్దిపాటి గర్వం ప్రదర్శించెదురు.



# వృశ్చిక రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**విశాఖ 4 వ పాదము లేదా అనూరాధ 1,2,3,4 పాదములు లేదా జ్యేష్ఠ 1,2,3,4 పాదములులో జన్మించినవారు వృశ్చికరాశికి చెందును**

**ఆదాయం - 14, వ్యయం - 14, రాజ పూజ్యం - 03, అవమానం - 01**

వృశ్చికరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంతాన సంబంధ విషయాలలో అత్యంత అనుకూల ఫలితాలు ఏర్పడును. దీర్ఘకాలంగా సంతానం కొరకు ప్రయత్నిస్తున్న దంపతులకు ఈ సంవత్సరం తప్పక సంతాన సౌఖ్యం లభిస్తుంది. బాగా ఎదిగిన పుత్ర సంతానం చక్కటి స్థితిలో స్థిరపడుట వలన మిక్కిలి ఆనందం అనుభవిస్తారు. అవివాహితులకు అతి చక్కటి వివాహ సంబంధాలు లభిస్తాయి. ప్రేమ వివాహాలకు పెద్దల అనుమతి లభిస్తుంది. విడిపోయిన స్నేహ బంధాలను తిరిగి ప్రారంభిస్తారు. మిత్రుల వలన లాభ పడతారు. మీ ప్రమేయంతో అందరికి ఇష్టమైన భారీ కార్యక్రమాలు కుటుంబంలో నిర్వహిస్తారు. భవిష్యత్ గురించిన దూరాలోచన మంచి చేస్తుంది. వాహన సౌఖ్యం ఏర్పాటు చేసుకొంటారు. వ్యాపారములు ఆశించిన విధంగా లాభకరంగా కొనసాగుతాయి. నాయకులకు ఉన్నత రాజకీయ అధికారము లభిస్తుంది. వృశ్చిక రాశి వారికి ఈ సంవత్సరం గురు గ్రహం వలన సంపూర్ణంగా మంచి ఫలితాలు ఏర్పడుతున్నాయి.

శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో వృశ్చికరాశి వారికి శని వలన 17-జనవరి-2023 వరకూ మానసిక ధైర్యం కొంచెం తగ్గుతుంది. పూర్వపు రోజుల లో ఉన్న సాహస స్వభావం లేదా ఉద్రేక స్వభావం ఉండదు. మీ వలన మీ సోదర సోదరీలకు బాగా కలసి వస్తుంది. వారిని కూడా మీతో పాటు ఆర్ధికంగా ఎదుగునట్లు చేస్తారు. మీ ప్రతిభకు తగిన గుర్తింపు పరదేశాలలో లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు సులువైన ధన సంపాదన అధికంగా లభిస్తుంది. 18-జనవరి-2023 నుంచి మనశ్శాంతి ఉండదు. గౌరవ ప్రదం కాని పనులు చేయవలసి వస్తుంది. అధిక వ్యయం ఏర్పడుతుంది. కళత్ర జీవనంలో సౌఖ్యం ఉండదు. క్రమ క్రమంగా బంధు వర్గానికి దూరం అవుతారు. వారసత్వ సంపద మీరు చేసిన కొన్ని తప్పిదాల వలన కొంత వ్యయం అవుతుంది. విద్యార్ధులకు విద్యా విఘ్నాలు ఎదురవుతాయి. శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో వృశ్చికరాశి వారికి ఏలినాటి శని దశ లేదు.

శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో వృశ్చికరాశి వారికి రాహువు వలన అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వైద్య లేదా శస్త్ర చికిత్సలు విజయవంతం అవుతాయి. మీ వెంటే ఉంటూ మీపై కుట్రలు పన్ను వారిని గుర్తించ గలుగుతారు. నూతన శత్రువులు ఎవరూ ఈ సంవత్సరంలో తయారు అవ్వరు. ప్రత్యర్ధుల ఎత్తుగడలను నశింప చేయగలుగుతారు. మొత్తం మీద ఈ సంవత్సరం రాహువు వలన మంచి ఫలితాలు ఏర్పడతాయి.



# GOLD SPONSORS




Largest and customer friendly entire Indian family clothing store in Seattle area

@ Crossroads Bellevue

SAREES - SALWARS
KURTIS - FASHION JEWELRY
MENS CLOTHING
KIDS CLOTHING - GIFTS

F5, Crossroads Bellevue
www.sakkhistyle.com
(425) 698-9400 | f/sakkhistyle

---

Best Choice
R E A L T Y

We've got you covered.

**Sridhar Devineni**
Real Estate Broker

503.333.9884
srid_devi@yahoo.com
choicehomes4sale.com
16400 Southcenter Pkwy. Ste. 306
Seattle, WA 98188

# ధనూరాశి వార్షిక రాశి ఫలాలు 2022

**మూల 1,2,3,4 పాదములు లేదా పూర్వాషాఢ 1,2,3,4 పాదములు లేదా ఉత్తరాషాఢ 1 వ పాదములో జన్మించినవారు ధనూరాశికి చెందును**

**ఆదాయం- 02, వ్యయం - 08, రాజ పూజ్యం - 06, అవమానం - 01**

ధనూరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన తల్లి తండ్రుల వలన, భూమి లేదా గనుల సంబంధ పెట్టుబడుల వలన మిక్కిలి లాభములు ఏర్పడతాయి. విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి జీవితంలో వికసిస్తారు. స్త్రీల పేరుపై నూతనంగా గృహ సంపదలు ఏర్పడుతాయి. కోరుకున్న విధంగా వాహన సౌఖ్యం ఏర్పరుచుకుంటారు. సన్మానాలు పొందుతారు లేదా సమాజంలో చక్కటి గుర్తింపు పొందుతారు. మీ కష్టార్జితంతో కుటుంబసభ్యులకు సౌఖర్యవంతమైన జీవితాన్ని ఏర్పాటు చేస్తారు. వైవాహిక మరియు సంతాన సంబంధ విషయాలలో సంతోషకరమైన ఫలితాలు పొందుతారు. ఉద్యోగ జీవనంలో నూతన అధికారాలు ప్రాప్తిస్తాయి. బంధు వర్గంలో మీ పరపతి పెరుగుతుంది. ముఖ్యంగా తల్లి వలన లేదా మాతృ వర్గీయుల వలన అధికంగా లాభ పడతారు. వ్యవసాయదారులకు సంపూర్ణ పంట దిగుబడి లభిస్తుంది. నూతన భూములు కొనుగోలు చేయడానికి ఈ సంవత్సరం అంతా అనుకూలమైన కాలం.

ధనూరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శని వలన 17-జనవరి-2023 వరకూ అంత మంచి ఫలితాలు ఏర్పడవు. సొంత మనుష్యులను విడిచి పెట్టి దూరంగా ధనార్జన చేయుట మానసికంగా కృంగదీస్తుంది. నేత్రాలకు సంబందించిన ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. ద్వితీయ వివాహ ప్రయత్నాలు చేయు వారికి విఘ్నాలు ఎదురై , వాటిని అధిగమించుట ద్వారా ఈ సంవత్సరం తప్పక వైవాహిక జీవనం తిరిగి ప్రారంభం అవుతుంది. వాహన ప్రమాదంలో ముఖ భాగానికి గాయాలు తగులుతాయి. శనైచ్చరుడు ధనూరాశికి చెందిన వృద్ధులకు మాత్రం ఈ సంవత్సరం అనేక ధన సంపత్తులు ప్రాప్తించునట్లు చేస్తారు. 18-జనవరి-2023 నుంచి ధనూరాశి వారికి గత 7 సంవత్సరాలుగా జరుగుతున్న ఏలినాటి శని దశ ముగుస్తుంది. కుటుంబ పరమైన చికాకులు తొలగిపోతాయి. నూతన ఆదాయ మార్గాలకు అవకాశాలు లభిస్తాయి. అన్ని విధాల జీవన సంతోషాలు ఏర్పడి చక్కటి మానసిక ప్రశాంతత అనుభవిస్తారు.

ధనూరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో రాహువు వలన ఆర్థికంగా చెడు ఫలితాలు ఏర్పడవు. కాని సంతాన ప్రయత్నాలను కొద్దిగా నష్టపరచును లేదా స్త్రీ సంతానం లభించునట్లు చేయును. అయితే మగ బిడ్డను దత్తత తీసుకోదలచిన దంపతుల ప్రయత్నాలను మాత్రం విజయవంతం చేయును. తల్లిగారిని ఆనారోగ్య సమస్యలకు గురిచేయును. మీరు ధరించు దుస్తుల పట్ల ఆసక్తి సన్నగిల్లి మలిన వస్త్రాలు తరచుగా ధరించు పరిస్థితులు ఏర్పరచును. ప్రపంచ పర్యాటనలు లేదా దూర ప్రాంత విహారయాత్రలు ఏర్పరచును. విద్యార్థులకు విద్యాసక్తి పెరుగునట్లు చేయును.



# మకర రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**ఉత్తరాషాఢ 2,3,4 పాదములు లేదా శ్రవణం 1,2,3,4 పాదములు లేదా ధనిష్ఠ 1,2, పాదములలో జన్మించినవారు మకర రాశికి చెందును**

**ఆదాయం- 05, వ్యయం- 02, రాజ పూజ్యం- 02, అవమానం- 04**

మకరరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన మీ వద్ద ధనం ఉన్నా ఆ ధనం వలన సౌఖ్యం లేని జీవనం ఏర్పడును. సోదర సోదరి వర్గం వారి వలన మీరు ఆర్ధికంగా చికాకులు ఎదుర్కొందురు. వారి కొరకు ధనం అధికంగా ఖర్చు పెట్టవలసి వస్తుంది. జీవిత భాగస్వామి తరపు బంధువర్గం వలన అవమానములు పొందెదురు. జీర్ణశక్తికి సంభందించిన ఆరోగ్య సమస్యలు బాధించును. తరచుగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఖర్చులు పెరిగినా అవసరానికి తగిన ధనం సకాలంలో లభిస్తుంది. కుత్సిత స్వభావం తో శ్రేయోభిలాషులను దూరం చేసుకుంటారు. మీ కుటుంబ ప్రీతిని సొంత మనుష్యులకు తెలిసేవిధంగా ప్రవర్తించాలి. విద్యార్ధులకు అతి చక్కటి విద్యాభ్యాసం ఏర్పడుతుంది మరియు కెరీర్ పరంగా ఆశించిన విజయాలు పొందగలుగుతారు. ఉద్యోగ మార్పు కొరకు ఎదురుచూస్తున్న వారికి ఈ సంవత్సరం అంత కలసి రాదు. ఖచ్చితంగా లభిస్తుంది అనుకున్న అవకాశం చివరి నిమిషంలో చేజారిపోవును. రచనా రంగం లోని వారికి ఈ సంవత్సరం గురు గ్రహ అనుగ్రహం పుష్కలంగా ఉన్నది. మీ రచనలు అత్యంత ఆదరణ పొందుతాయి. వ్యవసాయ దారులు ఒక పంట నష్టపోవుదురు.

మకరరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శని వలన చిన్న పిల్లలను తరచుగా అనారోగ్య సమస్యలు బాధించును. అధికారులతో, పెద్దలతో మాట్లాడునపుడు అనవసర సంభాషణల వలన కోరి కష్టాలు తెచ్చుకుంటారు. రాజకీయ నాయకులకు ఈ సంవత్సరం ఏమాత్రం కలసి రాదు. నిత్య దురదృష్టం వెంటాడుతుంది. (వ్యక్తిగత జాతకంలో నీచ భంగం జరిగిన శని ఉన్న జాతకులకు మాత్రం రాజతుల్య జీవనం లభిస్తుంది.) పరదేశ అలవాట్ల పట్ల ఆకర్షితులు అవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటారు. మిత్ర విరోధాలు మిమ్మల్ని ఒంటరిని చేస్తాయి. నల్లని వస్తువులు, నల్లని వాహనాల విషయంలో సదా జాగ్రత్తగా ఉండవలెను. మకర రాశి వారు తరచుగా శనైచ్చరుడిని ఆరాధించుట, శాంతి జపములు జరిపించుకొనుట మంచిది. శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో కుడా మకర రాశి వారికి ఏలినాటి శని దశ జరుగుచున్నది. కావున ఈ సంవత్సరం కూడా మీరు సాహసోపేతమైన , అదృష్టం పై ఆధారపడు నిర్ణయాలు తీసుకొనుట మంచిది కాదు. అతినమ్మకం పనికిరాదు. షేర్ మార్కెట్ లేదా సినిమా రంగాలలో భారీగా పెట్టుబడులు పెట్టుట కలసిరాదు. విదేశీ ఉద్యోగ లేదా నివాశ ప్రయత్నాలు విజయవంతం అవ్వవు. విదేశ విశ్వవిద్యాలయములందు చదువు కోవాలనే వారికి మాత్రం మంచి అనుకూలత ఉంది.



# GOLD SPONSORS







# కుంభ రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**ధనిష్ఠ 3,4 పాదములు లేదా శతభిషం 1,2,3,4 పాదములు లేదా పూర్వాభాద్ర 1,2,3,4 పాదములలో జన్మించినవారు కుంభరాశి కి చెందును**

**ఆదాయం - 05, వ్యయం - 02, రాజ పూజ్యం - 05, అవమానం - 04**

కుంభరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన వ్యయం అధికంగా ఉన్నా రెట్టింపు ధనార్జన ఏర్పడుతుంది. మీ ఉదార స్వభావం మీకు మరియు మీ కుటుంబానికి పుణ్య ఫలితాన్ని ఆర్జిస్తుంది. విద్యార్ధులకు సంపూర్ణ విద్యాభ్యాసం లభిస్తుంది. ఏ రంగంలో ఆసక్తి ఉంటె ఆ రంగంలో తప్పక ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలు లభిస్తాయి. విద్యాభ్యాసానికి కావలసిన ధనం సకాలంలో సమకూరుతుంది. అవివాహితులకు తమ కన్నా ఉన్నత విలువలు కలిగిన కుటుంబం నుంచి జీవిత భాగస్వామి లభిస్తారు. సంతానం కొరకు వేచి ఉన్న వారికి చక్కటి పుత్ర సంతాన సౌఖ్యం లభిస్తుంది. మొత్తం మీద గురు గ్రహం ఆర్ధికంగా ఈ సంవత్సరం నిల్వధనాన్ని ప్రసాదిస్తారు. ఋణాల నుంచి విముక్తి లభింపచేస్తారు.

కుంభ రాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో శని వలన 17-జనవరి-2023 వరకూ అధికంగా వృధా ధన వ్యయం ఏర్పడుతుంది. దుర్మార్గులతో సహవాసం చేయుట వలన మీరు శ్రమపడి ఆర్జించిన ధనం ఖర్చు అవుతుంది. వాహనాలు నడుపునపుడు జాగ్రత్త అవసరం, తాత్కాలిక అంగ వైకల్యం బాధించు సూచనలు ఉన్నవి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, పెద్ద వయస్సు వారు నిత్యం మృత్యుంజయ మంత్ర స్మరణ చేయుట మంచిది. కోర్టు కేసులలో, పోలీసులతో చికాకులు ఉన్నవి. అసత్యవాది అని, స్వజనులను మోసగించే గుణం కలిగిన వారు అని అపవాదులు ఏర్పడును. 18-జనవరి-2023 తదుపరి మీ రుపశీల సద్గుణాలు అందరిలో గుర్తింపు పొందుతాయి. అపవాదులు తొలగిపోతాయి. మీకు ఎదురగు వివాదాలు వెనువెంటనే తొలగిపోతాయి. శారీరక శ్రమ మాత్రం అధికం అవుతుంది. కుంభ రాశి వారికి ఈ సంవత్సరం కూడా ఏలినాటి శని దశ జరుగుతున్నది. కావున సదా అలోచించి జీవన విధానంలో మార్పులు చేసుకోవాలి. అతి విశ్వాసం పనికిరాదు.

కుంభరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో రాహు గ్రహం వలన జాతకులు కొద్దిగా క్రోధ స్వభావం ప్రదర్శిస్తారు. అధిక పట్టుదల కలిగి ఉండి పనులు పూర్తి చేస్తారు. మీ మనో నిచ్చయత ఇతరులను అబ్బుర పరుస్తుంది. వ్యాపార వర్గం లోని వారికి చక్కటి వ్యాపార దక్షత వలన ధన లాభాలు ఏర్పడతాయి. ఆరోగ్యం కొద్దిగా నెమ్మదిస్తుంది. సోదర వర్గం మీ పట్ల కొంత అశ్రద్ధ ప్రదర్శిస్తారు. కుంభ రాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవతసరంలో కేతు గ్రహ వలన వారసత్వ పరంగా ఆర్ధిక లాభాలు ఏర్పడతాయి. తండ్రి గారికి ఆరోగ్య సమస్యలు కూడా ఏర్పడుతాయి.



# మీన రాశి వార్షిక రాశి ఫలాలు 2022

**పూర్వాభాద్ర 4వ పాదము లేదా ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు లేదా రేవతి 1,2,3,4 పాదములలో జన్మించిన వారు మీన రాశికి చెందును**

**ఆదాయం - 02, వ్యయం - 08, రాజ పూజ్యం - 01, అవమానం - 07**

మీనరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో అనగా 02-ఏప్రిల్-2022 నుండి 21-మార్చ్-2023 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన అత్యంత యోగ్యమైన జీవన మార్గం లభిస్తుంది. నిరుద్యోగులకు చక్కటి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. పండితుల సాంగత్యం వలన అనేక శాస్త్రాలపై అవగాహన ఏర్పడుతుంది. సినిరంగంలోని రచయితలకు ఈ సంవత్సరం అదృష్టం వరిస్తుంది. తలపెట్టిన భారీ కార్యక్రమాలు పూర్తి చేయుటకు దేహధారుఢ్యత సహకరిస్తుంది. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. విద్యార్థులకు బంగారు భవిష్యత్ లభిస్తుంది. పోటీ పరీక్షలలో సులువుగా రాజ్యాంగ పదవులు పొందగలుగుతారు. సమాజంలో కుటుంబ గౌరవాన్ని పెంచుతారు. సంతాన ప్రయత్నాలు చేయువారికి ఆకర్షణీయమగు సంతానం ప్రాప్తిస్తుంది ఈ విధంగా శుభకృత్ నామ సంవత్సరంలో మీనరాశి వారికి గురువు అన్ని విధాల శుభ ఫలితాలు ప్రసాదిస్తారు.

మీనరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవతరంలో శని వలన 17-జనవరి-2023 వరకూ సులువైన ధన సంపాదన లభిస్తుంది. అతి చక్కటి ఆరోగ్య సౌఖ్యం అనుభవిస్తారు. ముఖ్యంగా వైద్య రంగంలోని వారికి ఈ కాలం అత్యంత కీర్తి గౌరవాలను, ధనాన్ని లభింప చేస్తుంది. జీవిత భాగస్వామి వలన ఆర్థిక, శారీరక సౌఖ్యం ఏర్పడుతుంది. మీ పేరుపై భూ సంపద ఏర్పరచుకుంటారు. 18-జనవరి-2023 నుంచి మీనరాశి వారికి ఏడున్నార సంవత్సరముల ఏలినాటి శని దశ ప్రారంభం అవుతుంది. (అనగా మొదటి పాదం) ఈ దశ ప్రారంభం నుంచి పూర్తిగా వ్యతిరేక ఫలితాలు ఏర్పడతాయి. మీ నిర్ణయాల వలన మీరే ఆరోగ్య పరంగా, ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. మీ చేతిపై చెడు కార్యక్రమాలు జరిగి పాప ఖర్మ ఫలాన్ని ఏర్పరచుకుంటారు. ఆరోగ్యం బాగా దెబ్బ తింటుంది. వ్యక్తిగత జాతకంలో శని బలం లోపించిన వారికి కారాగారవాసం కూడా ఏర్పడు సూచనలు ఉన్నవి. ఏలినాటి శని దశ ప్రారంభం నుంచి మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరించాలి. అనవసర దూరప్రాంత ప్రయాణాలు చేయకూడదు. నిత్యం శని గ్రహ కవచం స్మరించుట వలన సమస్యలు కొంత వరకు తగ్గుతాయి.

మీనరాశి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరంలో రాహువు వలన మాంస సంబంధ వ్యాపారం చేయు వారికి, చేపల వ్యాపారం చేయు వారికి మిక్కిలి లాభములు ఏర్పడును. గృహ సంబంధ మార్పులు లేదా నూతన గృహ నిర్మాణ పనులు అనేక విఘ్నాలు ఎదుర్కొనును. నూతనంగా పెళ్ళి చేసుకున్నవారు వైవాహిక జీవనంలో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటారు. ధనం ఆర్జించి వెంటనే తిరిగి ఖర్చు పెట్టేస్తుంటారు. ఇతరులపై బల ప్రయోగం ద్వారా లేదా మీ పలుకుబడి ప్రయోగించి పనులు పూర్తీ చేసుకోవాలి అనే ఆలోచనా విధానం తీవ్రంగా నష్ట పరుస్తుంది.




# GOLD SPONSORS






# పదవినోదం-1



## ఆధారాలు

### అడ్డం

1. సాహసం (3)
3. కొంతమందికి గర్వంతో పాటు వచ్చేది (5)
7. సుముఖం చేరువ (3)
8. చేవేరి (2)
9. నాగలి (3)
10. విజ్ఞాపన అభ్యర్థన (3)
12. తీగ (2)
14. పదాల అర్థాలనూ పర్యాయపదాలనూ తెలిపే గ్రంథం (2)
17. నాశనం ఆలింగనం (2)
18. కొరత వెలితి లోటు (2)
21. అన్నదమ్ములు (4)
23. పందేరం,వాటా లివ్వడం (3)
24. మూడో తిథి (3)
25. ప్రతిజ్ఞ (3)
26. వెలుగు రష్మి ప్రకాశం (2)
27. ఆపద విపత్తు (2)
29. వారణాసి(2)
30. నూనె తీసే యంత్రం (3)
33. స్వర్ణం (3)
37. శరీరం (3)
38. సముద్రం (3)
39. పెద్ద అల.... లక్ష్మణుడి భార్య ను గుర్తు చేస్తుంది (2)
40. ఆరాటం (3)
41. దానగుణానికి మారుపేరైన ఓ చక్రవర్తి (2)
43. విశ్వసించలేని లక్షణం (3)
44. అర్జీ(4)
47. అధికం(2)
48. బంధువు (2)
49. మద్యం (2)

### నిలువు

1. వివేకం (3)
2. సగుపాయం, సౌఖ్యం (3)
3. జనకుడి రాజ్యంలో ఒక నగరం (3)
4. ఇంకు (2)
5. పురాతన సంస్కృత భాషా శాస్త్రవేత్త వ్యాకరణవేత్తగా ప్రతీకలైన మహర్షి (3)
6. క్షామం లో దుర్భిక్షంలో (4)
9. ఇటుకాదు..... ఆవైపు (2)
11. తడబడుతూ మాట్లాడే లక్షణం (2)
13. శిరస్సులు (3)
15. ఖచ్చితంగా నిర్ద్వంద్వంగా (5)
16. హృదయం (2)
19. తామర (3)
20. ఆంధ్రమహాభారత కర్త (3)
21. సొగసు అందం (3)
22. ....భూమి అంటే స్మశానం (2)
23. కేరళ రాష్ట్రంలో ఓ నది (2)
25. చంద్రుడు (2)
26. తాటిమొలక (2)
28. స్థితికి మించిన వేషం (2)
29. మిరప రుచి (2)
31. బావి (2)
32. కరి (3)
34. పిల్లలు గాలిలోకి ఎగురవేసేది (4)
35. పశ్చిమం (4)
36. ఓర్పు , సహనం (2)
39. దీనిలోకి దిగబడితే అంతే సంగతులు (2)
40. తపస్సు చేసేవాడు (3)
41. సుంకం (2)
42. వేసవిలో చల్లని నీటి కోసం ఇది వాడతారు (2)
44. గాఢం, చిక్కదనం, గుబురు (2)
45. ఖద్దరు (2)
46. భూమి, ధాత్రి (2)

రచన
కళ్యాణి కొండూరు

## GOLD SPONSORS






# నా తెలుగు బడి ప్రయాణం

అప్పుడు నాకు ఎనిమిది సంవత్సరాలు. మేమంతా రెడ్మండ్ లో జరిగే ఆనంద మేళకు వెళ్ళటానికి సిద్ధమయ్యాము. ఆ సంవత్సరం నానమ్మ కూడా మాతో వుంది. అక్క మరియు నేను మొదటిగా ఆనంద మేళలో వివిధ ఇంఫ్లేటబుల్స్ తో ఆడుకున్నాము. తరువాత అక్కడ వున్న వివిధ వాణిజ్య / సమాచార బూత్ లను సందర్శించాము. అక్క మరియు అమ్మ హెన్నా దగ్గర ఉన్నారు. నానమ్మ తెలుగు లో వ్రాసిన బేనర్ చూపించింది, అదే తెలుగు బడి వారి సమాచార బూత్. మేమంతా అక్కడకు వెళ్ళాము, అక్కడ వాట్స్ మరియు తెలుగు బడి స్వచ్ఛంద సేవకులు మాకు తెలుగు భాష ప్రాముఖ్యత మరియు వారు నిర్వహించే వివిధ తరగతుల గురించి వివరించారు. నాన్నకు బాగా నచ్చింది, వెంటనే అక్కను మరియు నన్ను తెలుగు బడిలో నమోదు చేసారు. నాన్నను, నేను తెలుగు ఎందుకు నేర్చుకోవాలని అడిగాను, దానికి నాన్న, తెలుగు మన మాతృభాష అని మరియు రెండవ భాష నేర్చుకుంటే మెదడుకి మంచిది అని చెప్పారు. నేను రెండవ తరగతిలో చేరాను, అందులో గుణింతాలు, పద్యాలు మరియు చిన్న కథలు చదవటం నేర్చుకున్నాను. మూడవ తరగతిలో పురాణ కథలు, జాతీయ గీతాలు, గేయాలు మరియు పద్యాలు నేర్చుకున్నాను. ఇప్పుడు నేను నాలుగవ తరగతి లో వ్యాసాలు, పార్థ్య సారాంశం, దినచర్య వ్రాయటం మరియు చిన్న కథల పుస్తకాలు, దినపత్రికలు చదవటం నేర్చుకుంటున్నాను. నా తెలుగు ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన నా తల్లిదండ్రులకు, గురువులకు మరియు వాట్స్ యాజమాన్యానికి నా నమస్కారాలు.

రచన: రిషిక్ కొర్ల

## GOLD SPONSOR



# అమ్మ - నాన్న

అమ్మ బ్రతుకు నిచ్చురా నాన్న భవిత నొసగురా
అమ్మ ఊపిరిచ్చురా నాన్న ఉనికి గూర్చురా
అమ్మ కడుపు నింపురా నాన్న వెలుగునిచ్చురా
అమ్మ నాన్నలే కదా మనకు భువిని వేల్పులు
అమ్మ బ్రతుకు నిచ్చురా......
అమ్మ ఒడిని చేరితే అందులోనే సౌఖ్యము
నాన్న దారి నడిచితే అందులోనె ఉన్నతి
అమ్మ తృప్తి చెందుతే అందుతుంది స్వర్గము
నాన్న దీవెనాళితో సకల సిరులు లభ్యము
అమ్మ బ్రతుకు నిచ్చురా......
మమత మందిరమ్ములో అమ్మయే దైవము
ప్రగతి పథము జూపగా నాన్నయే గురువురా
జగతియందు గాంచగా జనని జనకులొక్కరే
గురువు దైవమవునురా నిత్యసత్యమరయరా
అమ్మ బ్రతుకు నిచ్చురా......
కడుపు తనది కాలినా కన్న కడుపు నింపురా
ఇష్టపడుచునోర్చురా కష్టాలను అమ్మయే
శ్రమకు ఫలము నెంచక బిడ్డకోసమై తాను
శ్రమను సలుపు చుండెడి శ్రామికుండు నాన్నరా
అమ్మ బ్రతుకు నిచ్చురా......
తల్లి దండ్రి జూచెడి చల్లనైన చూపులే
ప్రాణవాయువౌనురా ప్రాణికోటి కెన్నగా
ప్రాణదాతనెప్పుడూ మరవకోయి మానవా
అపుడె పదిలమౌనురా శాంతి చిత్తమందునా
అమ్మ బ్రతుకు నిచ్చురా......
ఎంత ఎత్తుకెదిగినా ఆ అమ్మకు కొడుకువే
ఎంత ప్రగతి గాంచినా ఆ నాన్నకు సుతుడవే
పదవులెన్ని పొందినా ప్రభుత నీవు నడపినా
అమ్మ నాన్న భిక్షయే మరువకోయి మానవా
అమ్మ బ్రతుకు నిచ్చురా......



రచన: రాంపల్లి నరసింహా రావు

# SILVER SPONSORS




**Huntington LEARNING CENTER®**

**22833 Bothell Everett Hwy Suite 156,**
**Bothell, WA 98021**
**(425) 877 2500**

**NAIR INSURANCE AGENCY**

AUTO HOME LIFE EARTHQUAKE BUSINESS

Praveen Nair C: (206)719-1070 O: (253)835-1335

pnair@farmersagent.com

Robo GOATs

Omega SQUAD #18015

# BOTHELL ROBOTICS

ROBOTICS SCHOOL

Learn Python, Java and Block Based Programing

# నీతి కథ

దుష్టులకు దూరం గా

ఒకరోజు చిన్న గొర్రెపిల్ల ఒకటి దాహం తీర్చుకోవడానికి అడవిలో ఉన్న ఓ కాలువ దగ్గరకు వెళ్లింది. ఆ అడవిలో క్రూరమృగాలు కూడా దాహం తీర్చుకోడానికి కాలువ దగ్గరికి వస్తుంటాయి. గొర్రెపిల్ల భయపడుతూనే గబగబా నీళ్లు తాగడం మొదలుపెట్టింది. దానికంటే ముందే అక్కడకు వచ్చిన ఓ నక్క కొద్ది దూరంలో నీళ్లు తాగుతుంది. కంగారులో గొర్రెపిల్ల నక్కను గమనించలేదు. ఒంటరిగా ఉన్న గొర్రె పిల్లను చూడగానే నక్క గట్టిగా ఏయ్ ఆగు! నేను తాగే నీళ్లన్నీ పాడవుతున్నాయి, అని అరిచింది .

'అయ్యో నక్క మామా! నీళ్లు నీవైపు నుంచి ఇటు పక్కకు పారుతున్నాయి. నువ్వు తాగేనీళ్లు నేనెలా పాడు చేస్తాను' అని అమాయకంగా అంది గొర్రెపిల్ల.

ఆ మాట నిజమే! కానీ అది ఒప్పుకోవడానికి నక్కసిద్ధంగా లేదు. 'నాతో వాదించడానికి నీకు ఎంత ధైర్యం?ఓహో ఏడాది కిందట నాతో గొడవ పెట్టుకున్న గొర్రెపిల్లవు నువ్వే కదూ!

'లేదు నక్క మామ! అప్పటికి నేనసలు పుట్టలేదు' అని చెప్పింది గొర్రెపిల్ల. ఆ మాటతో నక్కకి పట్టలేనంత కోపం వచ్చింది. 'అయితే నాతో గొడవ పడింది మీ అమ్మ అన్నమాట. మరి అప్పుడు నువ్వు కడుపులోనే కదా ఉన్నావు. కాబట్టి మీ అమ్మ గొడవపడితే నువ్వు పడినట్లే! అందుకే నీకు శిక్ష పడాలి... అంటూ ఒక్కసారిగా ఆ గొర్రెపిల్ల పైకి దూకింది నక్క.పారిపోయే అవకాశం లేక నక్క చేతుల్లోనే చనిపోయింది గొర్రెపిల్ల.



రచన
కళ్యాణి కొండూరు

## నీతి

మూర్ఖులు, దుష్టులతో, అనవసరంగా ప్రసంగాలు చేయకూడదు. వారికి వీలైనంత దూరంగా ఉండాలి

# పువ్వుల విష(య)ము

పువ్వుల సీజన్ షురూ
ఇంక నాకు నరకమే గురూ

పువ్వుల సీజన్ షురూ
ఇంక నాకు నరకమే గురూ

వస్తాయి తుమ్ములు, దగ్గులు, ఇంకా ఎన్నెన్నో శారీరక వింతలు
ఇంకో మూడు నెలలు తప్పవు ఈ తిప్పలు!

మెదడు అడుగుతోంది ఇప్పుడు జాగింగ్ చెయ్యటం ఎలా?
మనసు అంటోంది ఇంట్లో కూర్చుంటే పోలా!
వస్తాయి కళ్ళ మంటలు, గొంతులో కిచ్ కిచ్, ఇంకా ఎన్నెన్నో శారీరక వింతలు
ఇంకో మూడు నెలలు తప్పవు ఈ తిప్పలు!

కోవిడ్ మాస్కుతో బతికి పోతాము అనుకున్నా
కానీ పుప్పిడి ధాటికి మాస్కు పని చేయట్లేదన్నా!
వస్తాయి తుమ్ములతో తల నొప్పులు, ఇంకా ఎన్నెన్నో శారీరక వింతలు
ఇంకో మూడు నెలలు తప్పవు ఈ తిప్పలు!

పువ్వుల సీజన్ షురూ
ఇంక నాకు నరకమే గురూ

పువ్వుల సీజన్ షురూ
ఇంక నాకు నరకమే గురూ

పువ్వుల సీజన్ షురూ
ఇంక నాకు నరకమే గురూ

రచన: ఉప్పల కృష్ణ


# SILVER SPONSORS





Avant

AMIRA T. FAHOUM
DIRECTOR OF MARKETING
AMIRA.FAHOUM@AVANTASSESSMENT.COM
AVANT ASSESSMENT
PHONE 541.344.8872 MOBILE 206.300.2482
HTTPS://BIT.LY/3WJHX8L






# నీతి కథ

ఒకసారి ఇంద్రుడు రైతులు పనిచేస్తున్న తీరుపై అసంతృప్తి చెందాడు. వెంటనే "నేటి నుండి మరో పన్నెండు సంవత్సరాల వరకు వర్షం కురవదు, కాబట్టి మీరు వ్యవసాయం చేయలేరు" అని ప్రకటించాడు.

రైతులంతా కలిసి ఇంద్రుడిని వేడుకోగా, అప్పుడు ఇంద్రుడు "సరే... పరమశివుడు ఎప్పుడు ఢమరుకం వాయిస్తే, అప్పుడు వర్షం కురుస్తుంది" అని వరమిచ్చినట్టే ఇచ్చి, వచ్చే పన్నెండు సంవత్సరాల పాటు ఢమరుకం వాయించ వద్దని రహస్యంగా శివునికి చెప్పాడు.

రైతులు పరమశివుడి దగ్గరకు వెళ్లి ఎంత బతిమాలినా... పన్నెండు సంవత్సరాల తరువాత మాత్రమే ఢమరుకం వాయిస్తానని చెప్పాడు. రైతులు ఏమి చేయాలో తెలియక, పన్నెండు సంవత్సరాలు గడవడం కోసం వేచి చూడసాగారు.


కానీ ఒక రైతు మాత్రం తోటి రైతులు వెక్కిరిస్తున్నా లెక్క చేయకుండా ప్రతి సంవత్సరం పొలం దుక్కి దున్నడం, విత్తడం, ఎరువులు వేయడం వంటి పనులు క్రమం తప్పకుండా చేస్తూనే వున్నాడు.

మూడు సంవత్సరాల తర్వాత, ఎప్పటి లాగానే ఆ రైతు పంట వేశాడు. మిగిలిన వారు అందరూ కలసి వెళ్లి "వర్షం పడదని తెలిసి కూడా ఎందుకు సమయం మరియూ శ్రమ వృథా చేస్తున్నావూ" అని అడగ్గా...దానికి ఆ రైతు "వర్షం లేకుంటే పంట పండదు అని నాకూ తెలుసు, కానీ తీరా పన్నెండు సంవత్సరాల తరువాత వర్షం కురిసినా అప్పటికి వ్యవసాయం పనులు మరిచి పోకుండా వుండేటందుకే ఈ పనులు చేస్తున్నాను" అని చెప్పాడు.
ఇదంతా విన్న పార్వతి ఆ రైతు వ్యక్తిత్వం గురించి శివునికి గొప్పగా చెప్పి... తమరు ఢమరుకం వాయించడం మరచి పోలేదు కదా, అన్నది చమత్కారంగా. అంతట పరమశివుడు ఇదిగో చూడు అంటూ అప్రయత్నంగా ఢమరుకం వాయించాడు.
తక్షణమే వర్షం కురిసింది. దీంతో ఆ రైతు పొలంలో పంట బాగా పండగా... మిగిలిన రైతులకు కడుపు మంటే మిగిలింది.

కాబట్టి మిత్రులారా......

ముగింపు : ఎదురు చూస్తూ సమయం వృథా చేయకుండా... రేపటి రోజున ఏమి చేయాలో దానికి సన్నద్ధం కావాలి.

"సాధనమున పనులు  సమకూరు ధరలోన"



# పదవినోదం-2

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 | 32 |
| 33 | 34 | 35 | 36 | 37 | 38 | 39 | 40 |
| 41 | 42 | 43 | 44 | 45 | 46 | 47 | 48 |
| 49 | 50 | 51 | 52 | 53 | 54 | 55 | 56 |
| 57 | 58 | 59 | 60 | 61 | 62 | 63 | 64 |

## ఆధారాలు

### అడ్డం

1. 'శ' అక్షరంతో కోరిక అని అర్థం
3. డబ్బు ఎంత కావాలి (4)
10. పంచిపెట్టడం
15. రాత్రి నిద్రలో పలకరించేవి
17. తొలి నక్షత్రం
21. అచ్చు
27. ఇది మ్రోగినట్లు కనకము మ్రోగదు
30. ప్రపంచంలో ఏడు
33. విష్ణునివాసం
37. హానికరమైన పాము
44. దూరానికి ఒక కొలత
47. అడ్డం ఒకటితో ఒక పిండివంట
51. 'చందనం' పర్యాయపదం
57. ఒక ఆకుకూర
61. మితంగా

### నిలువు

3. కొంగర జగ్గయ్యకు పేరు తెచ్చింది
4. ఇంటి నిర్మాణంలో వాడే పరికరం
5. యుద్ధం
8. వృత్తంలో లేనిది
10. కవిసామ్రాట్ వారి ఇంటిపేరు ఈ నాథుడు
15. చెంప పై భాగం
17. తెలుగు సంవత్సరాల సంఖ్య
22. కరుగు
34. ఒక కొలత
37. తూచు సాధనం
44. కోపం
49. రాత్రిలో ఒక భాగం
51. పవిత్ర నది
54. లోపించుట
56. ఖాళీగా ఉంటే ఇవి పడుతున్నారంటారు (పైకి)

రచన
సుభద్ర సోమయాజుల


# అద్భుతమైన నీతి కథ


ఒకసారి శ్రీకృష్ణ దేవ రాయల వారు తన పెంపుడు కుక్కతో పెద్ద పడవలో ప్రయాణిస్తున్నారు. కుక్కకి సౌకర్యంగా లేదేమో మొరుగుతూ తెగ అల్లరి చేస్తోంది. విసుక్కున్నారు రాయల వారు. కుక్కని అదుపులో పెట్టడం ఎవరివల్లా కాలేదు. తెనాలి రామకృష్ణుడు వచ్చి "మహారాజా! తమరు అనుమతిస్తే కుక్కని నేను అదుపు చేస్తాను" అన్నాడు. సరేనన్నారు రాయలవారు. వెంటనే తెనాలి రామకృష్ణ ఆ కుక్కని తీసుకుపోయి నదిలో పారేశారు. కుక్క ప్రాణభయంతో ఈత కొడుతోంది.


కాసేపయ్యాక కుక్కని మళ్ళీ పడవలోకి తెప్పించాడు తెనాలి రామకృష్ణ. అంతే కుక్క ఒక మూలకి పోయి మొరగకుండా అల్లరి చేయకుండా ముడుచుకుని పడుకుంది. ఆశ్చర్యపోయిన రాయల వారు "ఏం మాయ చేశావు రామకృష్ణా" అని అడిగారు. రామకృష్ణ నవ్వేసి మహారాజా! లోకంలో అందరూ తనున్న స్థితికి తృప్తి పడకుండా ఇంకా ఏదో కావాలని ఆశపడతారు. నీటిలో పడేశాక అంతకు ముందు తనెంత సురక్షిత ప్రదేశంలో వున్నదో అర్థమయి కుక్కకి జ్ఞానోదయం అయింది అన్నాడు. అలాగే మన పిల్లలకు ఎన్ని సౌకర్యాలు కల్పించినా వాటి విలువ అర్థం కావడం లేదు. కావున కష్టం యొక్క విలువను, సమాజంలో ఏ మాత్రం సౌకర్యాలు లేకుండా జీవించే వారిని గురించి తెలియజేయాలి.



# చిన్నపిల్లల సరదా చిత్రాలు







రచన
సునీత కొత్తపల్లి

# నేనే స్వర్గానికి వెళితే.....

గాల్లో దూదిపింజలా తేలిపోతున్న నా శరీరాన్ని ఆపడానికో లేదా దారి చూపడానికో గానీ నా రెండు చేతుల్ని పట్టుకుని ఇద్దరు దేవకన్యలు స్వర్గపు ద్వారం వైపు మబ్బుల మెట్లమీదనించి నడిపిస్తున్నారు. అబ్బో! ఎప్పుడో నాకు తెలియకుండా చేసిన పుణ్యము ఏదో నన్నిలాగ స్వర్గానికి చేరుస్తోందనుకున్నా.

ఐతే, ఇక్కడ మా చుట్టాలంతా కనిపిస్తారేమో వెతకాలి. రెండో తరగతిలో ఏదో ఎక్కం సరిగ్గా చెప్పలేదని పిక్కపాశం పెట్టిన మా ముక్కుపొడుం మాస్టారు కనిపిస్తారేమో చూడాలి. ఎందుకంటే అప్పుడు ఆయన నరకానికి పోవాలని మాలావు శాపమిచ్చా. ఇంకా నా లాగ ఎందరో... అలాగే పక్కింట్లో జామకాయలు దొంగతనంగా కోసిన సుబ్బడు, మా సీతక్క రిబ్బన్లు కొట్టేసిన వీరలక్ష్మి, మేం ఎండబెట్టిన వడియాలు, మాగాయ ముక్కలు దొబ్బేసిన పక్కింటి పిన్నిగారు ఇలా నాకు తెలిసిన వాళ్ళకి కూడా నాలాంటి బంగారు అవకాశం దక్కిందేమో అని అనుమానం.

మరీ పొద్దున్నే బయలుదేరినట్టున్నాం. కాఫీ, టిఫిను సంగతేమిటో!! మనం ఎప్పుడూ తినే దోశ, ఇడ్లీ, ఉప్మా, పెసరట్టు లాంటివి పెడతారా? అలా ఐతే ఉత్తరభారతదేశం వాళ్ళ సంగతేంటి, వాళ్ళకి చపాతీలు, పూరీలు అలవాటు కదా? లేదంటే అందరికీ బఫే బ్రేక్ఫాస్ట్ గానీ ఉంటుందేమో. వచ్చేటప్పుడు పెట్టే బేడ తెచ్చుకోలేదు గనక బట్టలు సంగతి ప్రశ్నార్థకమే. లేదంటే ఆకలి వేయకుండా అమృతపు చుక్కలు, కట్టుకోడానికి దేవతావస్త్రాలు (ఛ!! నిజమైనవే బాబు...) ఇస్తారేమో. కాలక్షేపానికి టీవీలు, సినిమాలు చూపిస్తారా? సినిమా అంటే జ్ఞాపకం వచ్చింది. యమగోల సినిమాలో లాగా రంభ, ఊర్వశి, మేనక నాట్యం చేస్తుంటే మగవారిని మాత్రమే రానిస్తారో లేదా ఆడవారిని కూడా రానిస్తారో చూడాలి. అరె! ఆ కనపడేది విశ్వనాథ సత్యనారాయణ గారా? వారితో పాటు శ్రీ శ్రీ గారు, ఉషశ్రీ గారు, బాపు గారు, ముళ్ళపూడి వారు కూడా సమావేశమైనట్టున్నారు. బహుశా ఇక్కడ కూడా మంచి కళాఖండం లాంటి సినిమాలు తీస్తే ఎలా ఉంటుందా అని చర్చిస్తున్నట్టున్నారు. దానికి కావాల్సిన సంగీతం, సాహిత్యం సమకూర్చడానికా అన్నట్టు ఘంటసాల, బాలు, సాలూరు వారు, మహదేవన్ గారు, సినారె గారు, వేటూరి వారు గుమిగూడి తర్కించుకుంటున్నారు.

ఇంకొంచెం ముందుకి వెళ్ళి చూద్దును కదా, మహానటి సావిత్రి గారిని చూపిస్తూ ఆవిడ కథని సినిమా తీసారు గానీ మహానాయకురాలిని నా కథ తీయలేదేమని విజయనిర్మలని, యుద్దనపూడి సులోచనారాణిని, మాదిరెడ్డి సులోచనని ఇందిరాగాంధీ గారు ఇంగ్లీష్ లో నిలదీస్తుంటే వీళ్ళు తెలుగులో వినయంగా జవాబిస్తున్నారు. ఈ జనం సంగతి ఎలా ఉన్నా కామధేనువుని, కల్పవృక్షాన్ని ఇంకా ఎన్నో చూడాలి. రాత్రైతే అరుంధతీ నక్షత్రాన్ని దగ్గరగా చూడాలి, అసలే మా పెళ్లి పగలవడం మూలాన సరిగ్గా కనిపించలేదు. ఇంకా బోలెడన్ని ఆలోచనలు ఈగల్లా ముసురుకుంటుంటే ఎవరో తట్టి పిలుస్తున్నట్లనిపించి తెలిసినవారెవరైనా ఏమో అని చూశాను. అమ్మా!!! అంటూ ఆ స్వర్గాన్ని మరిపించే కమ్మని పిలుపుతో మా అబ్బాయి నిద్రలేపుతున్నాడు, ఏమిటమ్మా కలవరిస్తున్నావు అంటూ...

**రచన: రజిని వర్రె**

# పదవినోదం-3

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | | 4 | ■ | 5 | 6 | 7 |
| | ■ | | ■ | | ■ | 8 | | ■ | 9 | |
| | ■ | 10 | 11 | | ■ | | ■ | 12 | | ■ |
| 13 | 14 | ■ | | ■ | 15 | | 16 | | ■ | 17 |
| ■ | 18 | 19 | ■ | 20 | ■ | ■ | | ■ | 21 | |
| 22 | | | ■ | | ■ | 23 | | | ■ | |
| | ■ | ■ | 24 | | 25 | | ■ | ■ | 26 | |
| 27 | | 28 | ■ | 29 | | | ■ | 30 | | ■ |
| | ■ | 31 | | | ■ | ■ | 32 | | ■ | 33 |
| ■ | 34 | | ■ | 35 | | 36 | ■ | 37 | | |
| 38 | | | ■ | | ■ | | ■ | | ■ | |

## ఆధారాలు

### అడ్డం

1. ఏమరి పాటు, అశ్రద్ధ (3)
3. బ్ర హ్మ మానస పుత్రుడు, ఒక ఋషి (3)
5. కాపాడు హస్తం (3)
8. పావురంతో పంపేది (2)
9. ఎడమ చెయ్యి (2)
10. ఇంతకు ముందు (3)
12. సూక్ష్మ ము (2)
13. అనుమానం (2)
15. **Sports Gum** (4)
18. బంగారు  పర్వతం, అటునుంచి (2)
21. కాంతి, ప్రకాశం (2)
22. యుద్ధం (3)
23. ఉప్పు(3)
24. కర్నాటక లో ఒక నది (4)
26. **Depth**, పల్లము (2)
27. వేణువు, చెదిరింది (3)
29. కొలత(3)
30. జగమంతా ఒక ------- (2)
31. ఆగ్రా లో ఒక నది (3)
32. సహనం (2)
34. తలకట్టు  బాణం చివర (2)
35. **Persons Character** , చెదిరింది (3)
37. పోచంపల్లి వెంకటగిరి ...వస్త్రాలు (3)
38. బాణం చివర (3)

### నిలువు

1. భక్తి లో మునగడం (4)
2. వర్ణ ము (3)
3. గుర్తు  లేకపోవడం (3)
4. ------------ చినుకులు (4)
6. పార్వతీ దేవి (3)
7. నరకాధిపతి  (2)
11. బావి (2)
12. శిరస్సు 2)
14. దయ (3)
15. భార్య (2)
16. గౌరవంతో కప్పేది(3)
17. క్రొత్త సంవత్సరం 2022 (4)
19. మీరు కాదు(2)
20. వాల్మీకి రాసిన కావ్యం (7)
22. మా పెరటి జాంచెట్టు ... పాట హీరోయిన్  (3)
23. తీగ(3)
25. అడవి (2)
26. **Valley** (2)
28. ఒక ఆకుకూర (4)
30. ఇచ్చి పుచ్చుకోవడం (4)
33. మహేష్ బాబు నటించిన ఒక సినిమా (3)
34. క్షీరము (2)
36. అజంతా, ఎల్లోరా (2)

రచన
పి. గిరిజ

# ఘుమ ఘుమలు



## అమ్మ తరహాలో గుత్తి వంకాయ కూర

కొంచెం పల్లీలు, ¼ ఎండు కొబ్బరి చెక్క, ½ చెంచా నువ్వులు, ½ చెంచా ధనియాలు, ½ చెంచా షాజీర, 6 లవంగాలు, చిన్న ముక్క దాల్చీని చెక్క, అరముక్క అనాసపువ్వు తీసుకోవాలి. వీటన్నిటిని దోరగా వేయించుకుని మిక్సీలో పొడి చేసుకోవాలి. దానికి 2 చెంచాల అల్లం + వెల్లుల్లి ముద్ద, 1 చెంచా ఉప్పు, కొంచెం పసుపు, 2 చెంచాల మసాలా కారం వేసి మిక్సీలో ముద్దగా చేసుకోవాలి. ఈ ముద్దను నాట్లు పెట్టిన వంకాయలకు పట్టించాలి.

పొయ్యి వెలిగించి మూకుడు పెట్టి దానిలో నూనె వేసి కొంచెం వేడెక్కాక పొడవుగా సన్నగా తరుక్కున్న ఉల్లిపాయ ముక్కలను సిద్ధం చేసి పెట్టుకున్న వంకాయలను వేసి కొంచెం నీరు పోసి మూత పెట్టి మగ్గించాలి.

చివరగా సన్నగా తరిగిన కొత్తిమీర, పుదీనా ఆకులు వేసి మూతపెట్టి ఒక నిమిషం తరువాత దించేయడమే

అంతే ఘుమఘుమలాడే గుత్తివంకాయ రెడీ!!!! మీకు నోరూరుతోందనుకుంటా... 

## ఇంస్టా టొమాటో రైస్

ఇంస్టాపాట్ ని సాటే/వేపుడు మోడ్ లో ఆన్ చేయాలి. అరకప్పు వెన్న, 5 చెంచాల నూనె వేయాలి. అది వేడెక్కాక 5 లవంగాలు, 1 అంగుళం దాల్చీని చెక్క ముక్క, 1 చెంచా షాజీర, 5 బిర్యానీ ఆకులు, 3 యాలకులు వేయాలి. వీటన్నిటినీ ఒక నిమిషం పాటు వేగనిచ్చి ఒక కట్ట పుదీనా ఆకులని వేయాలి.

రెండు చెంచాల అల్లం + వెల్లుల్లి ముద్ద వేయాలి. వీటన్నిటినీ ఐదు నిమిషాల పాటు వేగనివ్వాలి. తరువాత సరిపడా ఉప్పు, 4 టమాటాల ముక్కలని కొంచెం పసుపు, 7 లేదా 8 పచ్చి మిరపకాయలను వేసి టమాటా ముక్కలు 70% వేగేటంతవరకు ఉంచాలి. దీనికి 5 కప్పుల బియ్యం, 7 కప్పుల నీరు వేయాలి. పైన కొత్తిమీర ఆకులని సన్నగా తరిగి వేయాలి. ఉప్పు సరిపడిందో లేదో చూసుకుని మూత పెట్టాలి. దీనికి సుమారుగా 3 చెంచాల ఉప్పు పట్టవచ్చు.

సాటే మోడ్ ఆపేసి రైస్ మోడ్ ఆన్ చేయాలి. అది అయ్యాక పది నిమిషాల పాటు చల్లారనిచ్చి తినేయడమే!!! 

రచన: శివ వల్లభ

# జవాబులు

## పదవినోదం-1

### అడ్డం

1. తెగువ
3. మిడిసిపాటు
7. సన్నిధి
8. రాణి
9. అరక
10. వినతి
12. లత
14. నిఘంటువు
17. లయం
18. లోపం
21. సోదరులు
23. పంపకం
24. తదియ
25. శపథం
26. తేజం
27. గండం
29. కాశీ
30. గానుగ
33. బంగారం
37. తనువు
38. కడలి
39. ఊర్మి
40. తపన
41. శిబి
43. కపటం
44. దరఖాస్తు
47. జాస్తి
48. చుట్టం
49. సుర

### నిలువు

1. తెలివి
2. వసతి
3. మిథిలా
4. సిరా
5. పాణిని
6. కరువు
9. అటు
11. నత్తి
13. తలలు
15. ఘంటాపథం
16. ఎద
19. పంకజం
20. పోతన
21. సోయగం
22. రుద్ర
23. పంప
25. శశి
26. తేగ
28. డంబం
29. కారం
31. నుయ్యి
32. ఏనుగు
34. గాలిపటం
35. పడమర
36. ఓర్మి
39. ఊబి
40. తపస్వి
41. శిస్తు
42. కూజా
44. దట్టం
45. ఖాదీ
46. ధర

## పదవినోదం-2

### అడ్డం

1. ఆ
3. అపారము
10. వితరణ
15. కల
17. అశ్విని
21. ముద్రణ
27. కంచు
30. వింతలు
33. వైకుంఠం
37. త్రాచు
44. క్రోసు
47. వడ
51. గంధం
57. మునగ
61. క్లుప్తంగా

### నిలువు

3. అతనికంఠం
4. పార
5. రణము
8. మూల
10. విశ్వ
15. కణత
17. అరవై
22. ద్రవించు
34. కుంచం
37. త్రాసు
44. క్రోధం
49. జాము
51. గంగ
54. లుప్తం
56. ఉ

## పదవినోదం-3

### అడ్డం

1. పరాకు
3. మరీచి
5. అభయ
8. టపా
9. వామ
10. ము
11. నుపు
12. తని
13. శం
14. క
15. ఆట
16. శాల
17. శు
18. రు
19. మే
20. శీ
21. శోభ
22. రణము
23. లవణం
24. భద్రా
25. వతి
26. లోతు
27. ఆర
28. ము
29. మానిక
30. మాయ
31. నముయ
32. ఓర్పు
33. అ
34. పాగా
35. ణము
36. గు
37. చేనేత
38. ములుకు

### నిలువు

1. పరవ
2. కులము
3. మరుపు
4. చితపట
6. భవాని
7. యమ
11. నుయ్యి
12. తల
14. కరుణ
16. శాలువ
17. శుభకృతు
19. మేము
20. శ్రీ మద్రామాయణము
22. రవళి
23. లతిక
25. వని
26. లోయ
28. మునగాకు
30. మార్పు
33. అతడు
34. పాలు
36. గుహ

## చిన్న పిల్లల సరదా పదవినోదం

సంకటి, దివిటి , పెరటి , నిరుటి, మావటి, అరటి
అవిటి,చెవిటి ,నిన్నటి, పడమటి, చీకటి

వాషింగ్టన్ తెలుగు సమితి

Washington Telugu Samithi


# తెలుగు బడి

## దేశభాషలందు తెలుగు లెస్స

రిజిస్ట్రేషన్స్ కొరకు

https://tinyurl.com/2p9fzaz5

SCAN HERE

QR CODE




సమాచారం కొరకు

Telugubadi@watsweb.org Literary@watsweb.org Board@watsweb.org

OVERLAKE | MEDICAL CENTER & CLINICS

## Overlake by the Numbers

| | | |
|---|---|---|
| **349**-BED Tertiary-care Hospital | **3000+** Employees | **250** Volunteers |
| **1000+** Active & Courtesy Providers | **300+** Employed Providers | **18** Specialty Clinics |




1035 116th AVE NE
Bellevue, WA 98004
overlakehospital.org

AG FinTax

## Financial, Taxation and Accounting services under one roof

for the dynamic business owners
destined to make it big in the industries they operate



### Services offered -

- Monthly Accounting
- Tax Planning
- Tax Filing & Compliance
- Virtual CFO Services

### Our CEO's Statement -

"Delete the function of accounting and taxation from your management checklist and focus on your core business operations while we handle them for you! We Promiseyour journey from Blitz to Ease"

### Our Taxation Services

- Tax Filing
- 1 on 1 planning
- Retirement Planning
- IRS Notices & Audit defense
- Wealth Management

2022 OFFICIAL MEMBER
Forbes
Finance Council

THE CEO PUBLICATION RECOGNIZES
Anil Grandhi
CEO & Founder of AG FinTax
AS TOP 20 DYNAMIC CEOs 2022 IN THE UNITED STATES

Contact us at
Ph: (425) 395-4318
E-Mail: support@agfintax.com
Website: www.agfintax.com

TRITON HOMES

LIVE IN LUXURY

20611 Bothell-Everett Hwy
#E166, Bothell, WA - 98012
425-381-5060
425-269-1412
info@triton-homes.com




*Custom Home Builder*

With Triton Homes, experience a better way to build your dream home.
We offer innovative designs with exceptional quality and luxurious finishes.

Scan to visit

triton-homes.com